




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 186 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 12 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 186 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 12 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం

- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణ



ంపెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్యకర రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం దిగజారి, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని, తీవ్రవాదం అరికట్టడానికి, మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల భూములను కాపాడటానికి ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టాన్ని తీసుకువస్తోందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు భూ మాఫియాకు పాల్పడ్డారని, ప్రభుత్వ, పేదల భూములను కొట్టేశారని ఆయన ఆరోపించారు. నేరాలను అరికట్టడానికి రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లను నెలకొల్పుతున్నామని ఆయన అన్నారు.వివేకా హత్య కేసును గుర్తు చేస్తూ, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావు లేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత అని, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని ఆయన అన్నారు.మహిళా భద్రతకు శక్తి యాప్ ఎంతగానో ఉపయో గపడుతుందని, ఆపదలో ఉన్న మహిళలు ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని చంద్ర బాబు తెలిపారు. గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శిం చారు. మహిళల భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఆడుకుందాం రండి...

### ఎమ్మెల్యేలను క్రీడా పోటీలకు ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- ఎమ్మెల్యేల ఒత్తిడి తగ్గించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు
- ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఎమ్మెల్యేలకు పోటీలు
- విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

పెన్ పవర్ డెస్క్:రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

వివరాలు 2లో..

## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలి



వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోవడంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక, ఇటీవల కాలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన డీలిమిటేషన్ అంశంపైనా

వివరాలు 2లో..

## అదుపుతప్పిన బస్సు... నలుగురి మృతి



పెన్ పవర్ డెస్క్:కర్నూలు జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్ లను ఢీ కొట్టింది. దీంతో నలుగురు దుర్మరణం పాలయ్యారు. జిల్లాలోని ఆదోని మండలం పాండవగల్లులో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సు ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో రైలును హైజాక్ చేశారు!

- పాకిస్తాన్ రైలును హైజాక్ చేసిన బలూచిస్తాన్ మిలిటెంట్స్ : రైలులో 400 మంది ప్రయాణికులు
- బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్‌ఏ
- జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి
- 400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్న వైనం



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను

వివరాలు 2లో..

## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ

- మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ
- గంగాజలంతో పాటు పలు బహుమతులు అందజేసిన నరేంద్ర మోదీ
- మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర జలాన్ని అందించారు.

వివరాలు 2లో..

## సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు లేఖ
- 9 పేజీల లేఖ రాసిన 400 మంది ఆర్టీసీ కార్మికులు
- చిన్న చిన్న పొరపాట్లకు తమను తొలగించారని ఆగ్రహం
- పెద్ద పెద్ద స్కాంలు చేశారంటూ సజ్జనార్‌పై ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులకు

వివరాలు 2లో..

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్
- అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాల కు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిథ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు.

వివరాలు 2లో..

## అన్ని కేసుల్లో పోసానికి బెయిల్ జైలు నుంచి విడుదలకు లైన్ క్లియర్

- బెయిల్ మంజూరు చేసిన కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
- రూ. 20 వేల పూచీకత్తు, ఇద్దరు జామీనతో బెయిల్ మంజూరు
- పోసాని నేడు జైలు నుండి విడుదలయ్యే అవకాశం




పెన్ పవర్ డెస్క్:అసభ్యకర వ్యాఖ్యల కేసులో అరెస్టైన నటుడు పోసానికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆదోని, విజయవాడ కోర్టుల్లో పోసానికి బెయిల్ మంజూరు అయ్యింది. ఇప్పటికే రాజంపేట, నరసరావుపేట కోర్టుల్లో బెయిల్ మంజూరైన పోసానికి ఇది బిగ్ రిలీఫ్ అనే చెప్పాలి. ప్రస్తుతం కర్నూలు జైలులో ఉన్న పోసాని బుధవారం ( మార్చి 12 ) జైలు నుంచి రిలీజయ్యే ఛాన్స్

వివరాలు 2లో..

## మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి

- ఏపీలో ఆందోళనల బాటపడుతున్న అంగన్వాడీలు
- అంగన్వాడీల తరపున గళం వినిపించిన షర్మిల
- అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవని స్పష్టీకరణ




పెన్ పవర్ డెస్క్:అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో అంగన్వాడీలు ఆందోళనల బాటపడుతుండడం పట్ల ఆమె స్పందించారు. మాట తప్పి

వివరాలు 2లో..

## అమెరికాలో పాకిస్తాన్ రాయబారికి నో ఎంట్రీ!

- పాక్ రాయబారి వాగన్‌కు అమెరికాలో ప్రవేశం నిరాకరణ.
- సరైన పత్రాలున్నా, తిప్పి పంపిన అమెరికా అధికారులు.
- వీసాలో వివాదాస్పద అంశాలే కారణమంటున్న అధికారులు.
- విచారణకు ఆదేశించిన పాకిస్థాన్ విదేశాంగ శాఖ.



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధికారులు తుర్క్‌మెనిస్థాన్‌లోని పాకిస్థాన్ రాయబారి కె.కె. ఎహ్సాన్ వాగన్‌ను లాస్ ఏంజెలెస్‌లో ప్రవేశించకుండా నిలిపివేశారు. సరైన వీసా, ప్రయాణ పత్రాలు ఉన్నప్పటికీ ఆయనను తిప్పి పంపినట్లు సమాచారం. ఈ సంఘటన దౌత్యపరంగా చర్చనీయాంశమైంది .ఎహ్సాన్ వాగన్ సెలవుల నిమిత్తం లాస్ ఏంజెలెస్‌కు వెళు తుండగా విమానాశ్రయంలో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారని 'ది న్యూస్' పత్రిక పేర్కొంది. ఆయన వీసాలో కొన్ని వివాదాస్పద అంశాలను

వివరాలు 2లో..

## వరద బాధితులకు జగన్ రూ.1 కోటి ఇచ్చారన్న బొత్స... ఇవ్వలేదన్న మంత్రి పార్థసారథి



- గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు
- వరద బాధితులకు రూ.1 కోటి విరాళం ప్రకటించిన జగన్
- ఈ అంశంపై నేడు శాసనమండలిలో చర్చ
- ప్రభుత్వంపై తమకు నమ్మకం లేదన్న బొత్స
- అందుకే పార్టీ తరపున తామే సాయం పంపిణీ చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గతంలో విజయవాడ వరద బాధితులకు వైసీపీ అధినేత జగన్ రూ.1 కోటి విరాళం ప్రకటించిన అంశం నేడు ఏపీ శాసనమండలిలో చర్చకు వచ్చింది. వరద బాధితులకు జగన్ రూ.1 కోటి ఇచ్చారని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అందుకు మంత్రి పార్థసారథి స్పందిస్తూ... ప్రభుత్వానికి జగన్ విరాళం ఇవ్వలేదని స్పష్టం చేశారు. దాంతో బొత్స స్పందిస్తూ ... కూటమి ప్రభుత్వంపై తమకు నమ్మకం లేదని, అందుకే జగన్ ప్రకటించిన కోటి రూపాయాల విరాళాన్ని తామే వరద బాధితులకు అందజేశామని వెల్లడించారు. అందుకు తానే బాధ్యత తీసుకున్నానని వివరించారు. వరద బాధితులకు పార్టీ తరపున సాయం అందించామని చెప్పారు. ఈ క్రమంలో, మండలిలోనే ఉన్న రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందిస్తూ... జగన్ ప్రకటించిన రూ.1 కోటి విరాళంపై విచారణ కమిటీ వేసేందుకు సిద్ధమని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

# అన్ని కేసుల్లో పోసానికి బెయిల్ జైలు నుంచి విడుదలకు లైన్ క్లియర్

- మొదటి పేజీ తరువాయి
ఉందని తెలుస్తోంది. అయితే.. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో14 కేసులు నమోదైన క్రమంలో ఆయనను రిలీజ్ చేస్తారా లేక మళ్ళీ పీటీ వారెంట్ పై మరో జైలుకు తరలిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన క్రమంలో పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిబ్రవరి 26న అన్నమయ్య జిల్లా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. కడప కోర్టు పోసానికి రిమాండ్ విధించటంతో రాజంపేట జైలుకు తరలించారు పోలీసులు. ఆ తర్వాత పీటీ వారెంట్ పై నరసరావుపేట, గుంటూరు, కర్నూలు.. ఇలా పలు జైళ్లకు తరలించారు పోలీసులు. మార్చి 5వ తేదీ నుంచి కర్నూలు జైలులో ఉన్న పోసానికి ఎట్టకేలకు ఇవాళ బెయిల్ మంజూరు చేసింది కోర్టు. పోసానికి బెయిల్ పిటిషన్‌ను ప్రభుత్వ న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. పోసానిని మరింత విచారించాలని... అసభ్యకర వ్యాఖ్యల వెనుక ఎవరున్నారన్నది తెలియాలని.. కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేశారు ప్రభుత్వం తరపు న్యాయవాదులు. సుదీర్ఘ విచారణ తర్వాత సోమవారం ( మార్చి 10 ) కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసిన కోర్టు.. ఇవాళ ( మార్చి 11 ) బెయిల్ మంజూరు చేసింది.. ఇకనైనా పోసాని జైలు నుంచి రిలీజ్ అవుతారా లేక ఈ ఎపిసోడ్ లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంటుందా వేచి చూడాలి.

## సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ

- మొదటి పేజీ తరువాయి
400 మంది ఆర్టీసీ కార్మికులు (సస్పెన్షన్‌కు గురైన) లేఖ రాశారు. ఈ లేఖలో సజ్జనార్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. సజ్జనార్ అనైతిక, అవినీతికి పాల్పడుతున్నారంటూ ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు ఆర్టీసీ కార్మికులు 9 పేజీల లేఖను రాశారు.హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు కార్మికులు మాట్లాడారు. సజ్జనార్ చేసిన అనైతిక పనులతో పాటు అవినీతికి సంబంధించి ఈ తొమ్మిది పేజీల లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.చిన్న చిన్న పొరపాట్లకు తమను ఉద్యోగం నుండి తొలగించడం ద్వారా తమ కుటుంబాలను రోడ్డున పడేశారని సజ్జనార్‌పై కొంతమంది కార్మికులు ఆరోపణలు చేశారు.సజ్జనార్ మాత్రం పెద్ద పెద్ద స్కాంలు చేస్తూ ప్రశాంతంగా ఉన్నారని హన్మకొండ డిపోకు చెందిన ఓ మహిళా కండక్టర్ కంటతడి పెడుతూ ఆరోపణలు చేశారు. సజ్జనార్ గారు, మా వంటి చిన్న చిన్న ఉద్యోగులపై పగబట్టవద్దని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించవద్దని వ్యాఖ్యానించారు. తాము ప్రజల మధ్య ఉన్నప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దే స్థానంలో సజ్జనార్ ఉన్నారని ఆమె అన్నారు.

## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలి

- మొదటి పేజీ తరువాయి
నారాయణ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్) జరిగితే దక్షిణాదిలో కేవలం 14 సీట్లే పెరుగుతాయని.... అదే ఉత్తరాదిలో ఏకంగా 150 సీట్లు పెరుగుతాయని అన్నారు. కేంద్రం వైఖరి సరి కాదని... మరో ఐదేళ్లు ఇలాగే పాలిస్తే దేశం రెండుగా విడిపోతుందని స్పష్టం చేశారు.

## అదుపుతప్పిన బస్సు... నలుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి
ఈ ప్రమాదంలో గాయపడిన మరొక వ్యక్తిని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ

- మొదటి పేజీ తరువాయి
నరేంద్ర మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవిత్ర జలంతో పాటు పలు బహుమతులను అందజేశారు. అనంతరం మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు.అంతకుముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గోలంతో నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్ గోలం పేరు మీద ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను వారు సందర్శించారు. ఇరువురు ప్రధానులు గార్డెన్‌లో చెరొక మొక్క నాటారు. అమ్మ పేరిట మొక్క నాటినట్లు నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## అమెరికాలో పాకిస్తాన్ రాయబారికి నో ఎంట్రీ!

- మొదటి పేజీ తరువాయి
గుర్తించడం వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా దీనిపై ఇంకా స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు.పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఈ విషయంపై స్పందిస్తూ, లాస్ ఏంజెలెస్‌లోని కాన్సులేట్‌ను విచారణకు ఆదేశించారు. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వాగన్‌ను ఇస్లామాబాద్‌కు పిలిపించే అవకాశం ఉంది. వాగన్ గతంలో ఖాట్మండులోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంలో సెకండ్ సెక్రటరీగా, లాస్ ఏంజెలెస్‌లోని పాకిస్థాన్ కాన్సులేట్‌లో డిప్యూటీ కాన్సుల్ జనరల్‌గా కూడా పనిచేశారు.
ఈ ఘటనకు దౌత్యపరమైన కారణాలు లేవని, గతంలో వాగన్ అమెరికాలో పనిచేసినప్పుడు వచ్చిన ఫిర్యాదుల వల్ల జరిగి ఉండవచ్చని పాకిస్థాన్ మీడియా వర్గాలు భావిస్తున్నాయి. త్వరలోనే పాకిస్థాన్‌పై అమెరికా కొత్త ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉందని అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ గతవారం తెలిపింది.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- మొదటి పేజీ తరువాయి
ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.
నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

## మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి

- మొదటి పేజీ తరువాయి
మోసం చేయడం అంటే ఇదేనని, తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ చేష్టలకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

**అంగన్వాడీల ప్రధాన డిమాండ్లు**

నెలకు గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.
గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలి.
మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి.
హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.
పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలి.
వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

## ఆడుకుందాం రండి...

- మొదటి పేజీ తరువాయి
ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.

## పాకిస్థాన్ లో రైలును హైజాక్ చేశారు!

- మొదటి పేజీ తరువాయి
బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది. 400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రైలును హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగాలు ఏవైనా చర్యలకు దిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది. అయితే, దేశంలోనే అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఇదే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన డీప్ సీ పోర్టుల్లో ఒకటైన గ్వాదర్ పోర్టు బలూచిస్తాన్ లోనే ఉంది.

## మంగళగిరి వాకర్స్ కు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి వాసులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. ఎకో పార్కులో ఉదయం నడకకు వచ్చే వాకర్లకు ఇక ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్నికల సమయంలో వాకర్స్ మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు, ఎకో పార్కులో ప్రవేశ రుసుం ఎత్తివేస్తున్నట్టు నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.
"ఎకో పార్కులో ప్రవేశ రుసుము తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరగా, మాట ఇచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టు శాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్ర వ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారు. అయితే, వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధుల నుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చు" అని తెలిపారు.

## డాలర్ డ్రీమ్స్.. డంకీ రూట్ లో భారతీయుడి మృతి

### ఏజెంట్ కు రూ.కోటి చెల్లించి కుటుంబంతో ప్రయాణం

### మధుమేహం కారణంగా మార్గమధ్యంలో అనారోగ్యంపాలై మృత్యువాత

### నికరగ్వాలో చిక్కుకున్న భార్యాబిడ్డలు

డాలర్ డ్రీమ్స్ తో అక్రమ మార్గంలో అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నించి మరో భారతీయుడు మృత్యువాత పడ్డారు. కుటుంబంతో పాటు డంకీ రూట్ లో ప్రయాణిస్తూ నికరగ్వాలో అనారోగ్యంపాలై చనిపోయాడు. ఆయన భార్యాపిల్లలు అక్కడే చిక్కుకుపోయారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో చనిపోయింది గుజరాత్ కు చెందిన దిలీప్ పటేల్ గా అధికారులు గుర్తించారు.సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే కోరికతో ఓ ఏజెంట్‌ను సంప్రదించాడు. భార్యబిడ్డలతో అమెరికా చేర్చడానికి ఏజెంట్ రూ.కోటి డిమాండ్ చేయగా.. భూమిని అమ్మి డబ్బులు చెల్లించారని గ్రామస్థులు చెప్పారు. డబ్బులు అందుకున్న తర్వాత ఏజెంట్లు దిలిప్ కుటుంబాన్ని తొలుత దుబాయ్ కి, అక్కడి నుంచి నికరగ్వాకు తీసుకెళ్లారు.అక్కడి నుంచి డంకీ మార్గంలో అమెరికాలోకి ప్రవేశించే క్రమంలో దిలీప్ అనారోగ్యానికి గురయ్యాడు. మధుమేహంతో బాధపడుతున్న దిలీప్ కు సరైన మందులు దొరకకపోవడంతో పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయాడు. దిలీప్ మరణంతో ఆయన భార్యాబిడ్డలు నికరగ్వాలో చిక్కుకుపోయారు. విదేశాంగ శాఖ స్పందించి దిలీప్ మృతదేహాన్ని, ఆయన భార్యాబిడ్డలను గుజరాత్ కు తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.

**గుమ్మలక్ష్మీపురం మార్చి 11, పెన్ పవర్ :** మండలంలో గల దుడ్డుఖల్లు పంచాయితీ, సచివాలయం హెడ్ క్వార్టర్ లో మహిళా దినోత్సవ వారోత్సవం, ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా :– దుడ్డుఖల్లు గ్రామ సర్పంచ్ నిమ్మక. నీలావతి, పంచాయతీ సెక్రటరీ:– రామకృష్ణ, పార్వతిపురం మన్యం జిల్లా, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు :– నిమ్మక. సింహాచలం మరియు దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ శైలజ స్వాతి లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా, నిమ్మక. సింహాచలం మాట్లాడుతూ మహిళ సాధి కారత మరియు మహిళలకు హక్కులు కల్పించాలని ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి గుర్తించి 1975లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా మార్చి 8వ తేదీని గుర్తించడం జరిగిందని అన్నారు.

అదేవిధంగా మహిళలపై జరుగుతున్నటువంటి వివక్షత అణిచివేత వంటి వాటిపై ప్రభుత్వాలు, ఐక్యరాజ్యసమితి స్పందించి వారికి ఉద్యోగ,మరియు రాజకీయ వ్యాపారల వంటి రంగాల్లో ముందుండాలని మహిళలకు ఆయన చూసించారు. అదే విదంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ తత్వంలో ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ :– మండంగి. సూర్యం, గిరి మాలతి సీ.ఈ.వో:– పువ్వుల. తిరుపతిరావు, మాజీ సర్పంచ్ :– కద్రక.కృష్ణారావు, బాలేసు పంచాయితీ సర్పంచ్:– ముండంగి.కళావతి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి..






● జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 11 :** విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలకు వెళ్లే విద్యార్థులందరూ తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిలషించారు. జిల్లా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని బస్సుకు జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. గతంలో జిల్లాలో నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులందరూ తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకునేలా విశాఖపట్నంలోని కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆర్ కె బీచ్ వద్ద గల ఐఎన్ఎస్ కుర్సురా సబ్ మెరైన్ మ్యూజియం, ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం, ఆర్కియాలజీ మ్యూజియంలను సందర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ ఆయా ప్రాంతాల్లో కొత్త విషయాలను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆ విధంగా తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలకు నాంధి పలకాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. మండలానికి మూడు పాఠశాలలు చొప్పున జిల్లాలోని 15 మండలాల నుంచి 45 మంది విద్యార్థులు ఈ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలకు బయలుదేరినట్లు జిల్లా విద్యా శాఖాధికారి డా.ఎన్.తిరుపతి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వై.సి.పి.పార్టీ పదవుల కోసం జిల్లా అధ్యక్షులకు వినతిపత్రం

**యువత అన్ని వర్గాల నుంచి పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి పదవులు**

**వై.సి.పి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్**



**ములగాడ, పెన్ పవర్, మార్చి 11 :**జీ.వీ.ఎం.సీ పరిధి 87 వార్డు వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా నియోజక వర్గ 87 వార్డ్ పరిధిలో పలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల కోసం మాజీ మంత్రి జిల్లా వైఎ స్ఆర్సిపి అధ్యక్షులు అయినటువంటి గుడివాడ అమర్నాథ్ కి పార్టీ పదవుల కోసం దరఖాస్తు పత్రాలు ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ పార్టీ స్థాపించి నేటి వరకు కష్టపడిన ప్రతి కార్యక ర్తలను గుర్తించుకొని వారికి పార్టీ పదవులు ఇస్తా మని అలాగే నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి బలోపేత్తను కి యువత అన్ని వర్గాల నుంచి పార్టీకి సేవలు అందించే వారిని గుర్తించి వారికి పదవులు అందజేసే విషయంలో దరఖాస్తు చే సుకోవాలని కోరామని అన్నారు అని జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ 87 వార్డు నాయకులు,దుగ్గపు దానప్పలు,బోండా గోవిందరాజులు,ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు,చిన్నారుల భద్రతకు "శక్తి" యాప్

- మహిళలు, పిల్లలపై వేదింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడమే లక్ష్యంగా శక్తి టీమ్స్
- మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకి పాల్పడితే కఠిన శిక్షలు
- ఐజీ ర్యాంకు అధికారి నేతృత్వంలో వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్
- డి.జీ.పీ హరీష్ కుమార్ గుప్తా




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, మార్చి 11 :** మహిళలు, చిన్న పిల్లలపై అఘా యిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడులను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఈ సందరరేగా హెచ్చరించారు. విజయనగరం జిల్లా పరిధిలో చిన్నారులపై జరిగిన అఘాయి త్యాల పోస్కో కేసుల్లో నిందితులకు 3 నెలల నుండి 6 నెలల లోపే శిక్షలు ఖరారు చేయడం లో విజయం సాదించిన విజయనగరం పోలీసు లను ఈ సందరరేగా డీజీపీ అభినందించారు. మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడే వారు శిక్షల నుండి తప్పించుకోలేరని అన్నారు. మహి ళలు, చిన్నారులపై నేరాలను నివారించడానికి ఐజీ ర్యాంకు అధికారి నేత ృత్వంలో "వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్" ను ఏర్పాటు చేసినట్లు ఈ సందరరేగా తెలిపారు. రాష్ట్రంలో మహి ళలు, చిన్నారుల భద్రతకు "శక్తి" యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈ శక్తి యాప్ కు పలు అదునాతన ఫీచర్ లను జోడించడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు టోల్ ఫ్రీ నంబర్స్ 181, 112, 1098,1093 కు కాల్ చేసినా లేదా మొబైల్లో ఉన్న శక్తి యాప్ లో గల '%వూూ%' మీట నొక్కినా లేదా ఫోనును అటూ, ఇటూ గట్టిగా ఊపినా కంట్రోల్ రూమ్ కి సమాచారం వెళ్లి నిమిషాల వ్యవధిలోనే శక్తి టీమ్స్ సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణగా నిలుస్తాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేదింపులు అరికట్టడం, నేరాలను నిరోధిం చడమే లక్ష్యంగా శక్తి టీమ్స్ పనిచేస్తాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు కేసుల విచార ణ, వేగవంతంపై ప్రత్యేక ద ృష్టి సారించడం జరిగిందన్నారు. ఆధునిక న్యాయ, ఫోరెన్సిక్ సాంకేతికతలను ఉపయోగిస్తూ నేరస్తులను శిక్షించేందుకు ఉద్దేశించిన చర్యలను బలోపేతం చేయడంతో పాటు బాధితుల హక్కులను కాపా డేందుకు, చట్టపరమైన ఆలస్యాన్ని తగ్గించేందు కు క ృషి చేస్తోందన్నారు. క్రమశిక్షణను పరిరక్షి స్తూ, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ క ృషి చేస్తోందని డీజీపీ ఈ సందరరేగా తెలిపారు.

## ఎట్ట కేలకు స్వగ్రామానికి...
## అప్పారావు కుటుంబ ఆచూకీ లభ్యం..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 11 :** అప్పారావు కుటుంబ ఆచూకీ లభ్యమైందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం అప్పారావు కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన అప్పారావు అనే వ్యక్తి 20 ఏళ్ల నుంచి కుటుంబానికి దూరంగా ఉంటూ, తమిళనాడుకి చెందిన అన్నాదురై దగ్గర గొర్రెల కాపరిగా పనిచేస్తున్నట్లు తమిళనాడు కార్మిక శాఖ అధికారులు గుర్తించారని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ విషయం పలు సమాచార మాధ్యమాల్లోనూ ప్రచురితం అయ్యిందని అన్నారు. అప్పారావు చెబుతున్న ప్రాంతం ఒడిశా సరిహద్దులో ఉన్నట్లు ఆయన చెపుతున్న వివరాలు ఆధారంగా తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు కూడా వాటిని పరిశీలించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. అప్పారావు కోరాపుట్ జిల్లా బంధుగాం బ్లాక్ పెద వల్లాడ పంచాయతీ చిన వల్లాడ గ్రామానికి చెందిన వ్యక్తిగా కుటుంబ సభ్యులు తెలియజేసారని చెప్పారు. అప్పారావు కుమార్తె దొంబుదొర సాయమ్మ, అల్లుడుదొంబుదొర చందు పార్వతీపురం మండలం డోకిశీల పంచాయతీ మునక్కాయ వలస గ్రామంలో నివసిస్తున్నారని వివరించారు.

# గుక్కెడు నీటికి మైళ్ల దూరం నడవాల్సిందే





**ఏజెన్సీలో తప్పని నీటి కష్టాలు.. త్రాగునీటికి కటకట**

**వేసవిలో దాహం తీరేనా,,,,**

**అధికారుల తీరు మారేనా,,,,!**

**పాడేరు,పెన్ పవర్ మర్చి 11.** వేసవి ప్రారంభంలోనే అల్లూరి జిల్లా ఏజెన్సీలో త్రాగునీటికి కటకట.గత రెండు నెలలుగా మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతూ కిలోమీటర్ల దూరం నడిచి కలుషిత నీరు తీసుకుని రావాల్సి వస్తుంది.వాడుక నీరు సంగతి దేవుదేరుగు గుక్కెడు త్రాగునీటికి కలుషితనీరే ఆధారం.అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తున్నాయి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటింటికి కులాయిలు ఏర్పాటు చేస్తున్నామని చాలా గొప్పగా ప్రకటనలు ఇస్తున్నప్పటికీ గుక్కెడు నీటికై కిలోమీటర్ల దూరం నడిచే యాతన తప్పడంలేదు.అధికారులు స్పందించి స్పందించకపోవడం, మరమ్మతులకు గురైన బోరును తక్షణం మరమ్మతులు చేపట్టి త్రాగునీ టికెట్ ప్రజలు పడుతున్న కష్టాలను పరిష్కరించాలని, ప్రతి ఇంటికి కులాయి ప్రతిపాదనను ఆచరణలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు అధికారులు మంత్రంగా పర్యటన చేపడుతున్నారు గాని సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రజల్లో సమస్యలను తక్షణమే తీర్చాలని లేనిపక్షంలో అధికార కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రజల అగ్రహానికి అధికారులు గురి కావద్దని హెచ్చరించారు

# రేషన్ సరుకుల పంపిణీలో పారదర్శకత పంపిణీలో అలసత్వం వద్దు





విద్యార్థులతో మమేకమై,భోజనం చేసి అభిప్రా యాలను స్వీకరించారు

ఆహార పదార్థాలను పరిశుభ్రంగా, నాణ్యంగా అందించాలి

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజిమాల దేవి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 11:** రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థలో ఎలాంటి జాప్యం లేకుండా, లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిష న్ సభ్యులు గంజిమాల దేవి అధికారులను ఆదే శించారు. మంగళవారం ఉదయం ఆమె నగరం లోని పలు రేషన్ డిపోలు, అంగన్వాడీ కేంద్రా లు, ప్రాథమిక పాఠశాలలు, మధ్యాహ్న భోజనం పథకాల అమలును పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. పంపి ణీ ప్రక్రియలో పొరపాట్లు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా పౌర సరఫరాల అధికారిణి కళ్యాణి, ఇతర అధికారు లతో కలిసి ఆసిల్ మెట్ట సర్కిల్ -2లోని రేషన్ డిపోను పరిశీలించారు. కార్డుదారుల వివరాలు అడిగి తెలుసుకుని, సరుకుల పంపిణీలో పారద ర్శకత పాటించాలని సూచించారు. అనంతరం కప్పరాడలోని అక్షయపాత్ర ఫౌండేషన్, యు.పి. హెచ్.సి కేంద్రాలను సందర్శించి, భోజన నాణ్య తపై ఆరా తీశారు. జీవీఎంసీ హైస్కూల్లో మ ధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, పిల్ల లకు స్వయంగా రాగిజావ అందజేశారు. విద్యా ర్థులతో ముచ్చటించి, ప్రభుత్వ పథకాల ప్రయో జనాలను వివరించారు.అలాగే, 54వ వార్డు న లంద నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంది స్తున్న పోషక ఆహారం, టేక్-హోమ్ రేషన్, రిజిస్ట ర్లను పరిశీలించి సంత ృప్తి వ్యక్తం చేశారు.ఎం. ఎల్.ఎస్ పాయింట్లో నాణ్యత ప్రమాణాల తని ఖీ నిర్వహించి, కఠిన నిబంధనలను పాటించా లని అధికారులను ఆదేశించారు.అనంతరం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (మేఘాద్రి గడ్డ) సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసం, 2023-24లో ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ ఉత్తీ ర?త స్థాయిని ప్రధానోపాధ్యాయురాలిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.



గురుకులంలోని భోజనశాల, వంటశాలను పరిశీలించి, బాలిక లకు అందిస్తున్న ఆహార నాణ్యతపై పలు సూ చనలు చేశారు. విద్యార్థులతో మమేకమై, వారి తో భోజనం చేసి వారి అభిప్రాయాలను స్వీక రించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లై, మహిళా, శిశు అభివ ృద్ధి, పాఠశాల విద్య, ఫుడ్ సేఫ్టీ, తూనికలు %ఙ% కొలమానాల శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# హయగ్రీవ భూ కేటాయింపు రద్దు:

- ప్రభుత్వ తీరుపై హర్షం వ్యక్తం చేసిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్
- ప్రభుత్వం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోండి విశాఖ కలెక్టర్ కు వినతిపత్రం.
- హయగ్రీవ సుధీర్ఘ భూ వివాదానికి తెర



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 11:** విశాఖలో హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ కి ఇచ్చిన12.51 ఎకరాల భూ కేటాయింపులను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువుల పై హర్షం వ్యక్తం చేసిన పీతల మూర్తి యాదవ్.

ఇది కూటమి ప్రభుత్వ విజయం

ప్రభుత్వ భూములు పరిరక్షణ లో ముఖ్య మంత్రి చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చిత్త శుద్ధి కి నిదర్శనం అని

రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ఉత్తరువుల ప్రకారం జిల్లా కలెక్టర్ వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.

"హయగ్రీవ భూముల్లో ఏ పనులు జరగకుండా చూడాలని...ఆ భూములు చుట్టూ కంచె వేసి కాపాడాలని...భూ కేటాయింపు రద్దుపై త్వరిత చర్యను వేగవంతం చెయ్యాలిఅని... రెవెన్యూ,మునిసిపల్ రికార్డులలో ఎంట్రీలను మార్చాలి అని...రిజిస్ట్రేషన్ విభాగానికి తెలియజేసి...ఈ భూమిని 22-%ూ% నిషేధ జాబితాలో చేర్చాలని,స్థలంలో అన్ని పరికరాలను స్వాధీనం చేసుకోవాలని... కలెక్టర్ ను కోరారు.

# గవ్వలమామిడి-సంపంగి పుట్టు గ్రామానికి రోడ్డు మోక్షం కల్పించండి

హుకుంపేట వైస్ ఎంపీపీ



**పాడేరు,పెన్ పవర్ మర్చి 11.**అల్లూరి జిల్లా,హుకుంపేట మండలం,గన్నేరుపుట్టు పంచాయితీ, గవ్వలమామిడి-సంపంగి పుట్టు -పీవీటీజీ గ్రామానికి తారు రోడ్డు గ్రాంట్ చేయాలనీ హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు,ఆ గ్రామ ప్రజల తో కలిసి డిమాండ్ చేశారు.సీపీఎం పార్టీ ప్రజాచైతన్య యాత్ర ల్లో భాగంగా వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు ఆ గ్రామానికి చేరుకొని అక్కడి ప్రజలతో కలిసి కష్ట సుఖాలు అడుగి తెలుసుకున్నారు.గ్రామానికి తారు రోడ్డు,పీవీటీజీ లకు 35 కేజీల బియ్యం అంత్యోదయా కార్డులు,గ్రావిటీ స్కీమ్ త్రాగునీటీ పైప్ లైన్ మంజూరు,పీఎం జన్ మన్ ఇల్లుకు రూ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి,రామన్న,రవి,గణేశ్, బాలన్న,కొండమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ గా వంగల దాలినాయుడు..

అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు బత్తిన మోహన్ రావు





**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, మార్చి- 11,**భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ గా వంగల దాలి నాయుడును కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షులు శొంఠి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఓబీసీ చైర్మన్లను నియమించినట్లు ప్రకటించారు. నూతన చైర్మన్లతో నేషనల్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేయించారు. దీనిలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాకు వంగల దాలి నాయుడు ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న పార్టీ సూచించిన విధి విధానాలను పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన వారి సమస్యలపై పోరాడి ప్రజలకు చేరువ కావాలాన్నారు. తద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచి పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి మెంబెర్ గిడుగు రుద్రరాజు,నేషనల్ కోఆర్డినేటర్ నాగరాజు కరువేకర్, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కర్ణాటక ఓబీసీ సెల్ ఇంచార్జ్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ గా ఎన్నికైన వంగల దాలి నాయుడు ను ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు అభినందించారు.

# నిరు పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది...





- పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే మా ప్రభుత్వ లక్ష్యం.
- మీ ఓటు తో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి...మాకు అధికారం ఇచ్చారు...మీ ఓటే ఒక ఆయుధం గా తారతమ్యం లేని పాలనను అందిస్తాం.
- వైఎస్సార్సీపీ ప్రభుత్వం గతంలో కక్ష సాధింపు చర్యలు చేపట్టి నిరుపేదల పెన్షన్స్ తొలగించారు...దీంతో దీర్ఘ కాలిక సమస్యల తో మందులు కూడా కొనుగోలు చెయ్య లేక మృత్యు వాత పడిన సంఘటనలు ఉన్నాయి. అందుకే తగు మూల్యం చెల్లించాల్సి వచ్చింది...
- రాష్ట్ర టీడిపి కార్య దర్శి వైరిచర్ల విరే ష్ దేవ్...

**కురుపాం, పెన్ పవర్, మార్చి- 11,**నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని...పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యంగా ప్రభుత్వ అధికారుల తో సమన్వయ పరుచుకొని అందరికీ న్యాయం చేస్తామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్ అన్నారు. మంగళవారం మండలంలోని చప్ప గోత్తిలి,మొండెంఖల్, కొండబారిడి, ఉరిడి, ఆరికకొరిడి గ్రామాల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి విరేష్ దేవ్ కూటమి ప్రభుత్వ కార్యకర్తల ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాల్లో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కోసం ప్రజలకు వివరించారు. గత వైసిపి నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అంద కుండా అడ్డుకున్నారని దీంతో చాలా వరకు ప్రజలు ఇబ్బంది పడ్డారని పెన్షన్ నిలిపి వేయటం తో దీర్ఘ కాలిక వ్యాధుల తో ఇబ్బంది పడిన నిరుపేదలు మృత్యు వాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు.అందుకే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ప్రస్తుతం నిరుపేదల, ప్రజాహిత ప్రభుత్వ పాలన ను కూటమి ప్రభుత్వం అందిస్తుందని,అర్హతే ప్రామాణికం, పార్టీలకు అతీతం అన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పాలనను అందిస్తుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కర్యక్రమలో కూటమి నాయకులు , పలు గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు,అభి మానులు పాల్గొన్నారు.

# సగ్గులు, కొదోంజోల, బిమిడీ గ్రామాల్లో తారు రోడ్డు నిర్మాణం





- 5 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపీటీసీ కోడా నబ్బో.
- తారురోడ్డు నిర్మాణానికి రూ. 5.32 కోట్ల నిధులు మంజూరు - పంచాయతీ రాజ్ ఏఈ వినీల్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 11.** మండలంలో గల బరడ పంచాయతీ సగ్గులు, కొదోంజోల, బిమిడి గ్రామాలలో ఐదు కిలోమీటర్లు తారు రోడ్డు 5.32 కోట్ల రూపాయలతో నిర్మాణానికి పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రహదారి ప్రక్కన భూములు గల రైతులను పిలిపించి మాట్లాడి రోడ్డు పనులు పూర్తి అయ్యేంత వరకు కాంట్రాక్టర్ కు ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా సహకరించాలని కోరారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాల బాగుంటుందని, రవాణ కష్టాలు తీరుతాయని ఆయాగ్రామ ప్రజలకు వివరించారు. రోడ్డు నిర్మాణ పనులో నాణ్యత ఉండాలని సదరు కాంట్రాక్టర్ ను సూచించారు. తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం రావడం ఆనందంగా ఉందని, రోడ్డు సౌకర్యం కల్పనకు కృషిచేసిన పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసిలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత సీసా బాలరాజు, ఆయా గ్రామాల ప్రజలు గిర్లి లైకోన్, గిర్లి శివకృష్ణ, సీసా బుద్ధ, బిస్నాత్, గురునాద్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారామలింగేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు




**గాజువాక : పెన్ పవర్, మార్చి 11 :**తారామలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహెూత్సవము ఘనంగా నిర్వహించనున్నామని 87 వార్డు కార్పొరేటర్ బోండా జగన్ తెలిపారు మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఈ ఉత్సవాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు ఈనెల 15 16 17 తేదీల్లో ఘనంగా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు

15వ తేదీన గణపతి పూజ దేవతామూర్తులకు నవసలక స్వప్న పూర్వక పంచామృతాభిషేకము 16వ తేదీన మండల పునః పూజలు రుద్రాభిషేకము బిల్వార్చన ఉంటుందన్నారు 17వ తేదీన దేవతామూర్తులకు కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు ఈ ఉత్సవాలకు వార్డులోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలు జయప్రదం చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు.

# 13న ఉచిత నేత్ర వైద్య శిబిరం..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 11:** ఈనెల 13న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బడే నాగభూషణ రావు తెలిపారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం కర పత్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విడుదల చేశారని ఆయన చెప్పారు. విజయనగరం జిల్లా వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం లయన్స్ క్లబ్ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరై, విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

ఈ కార్యక్రమంలో తోటపల్లి టెంపుల్ ట్రస్ట్ ట్రెజరర్ శ్రీరామచంద్ర మూర్తి, డి ఆర్ యు సి సి సభ్యులు శ్రీహరి, ఏ ఐ సాఫ్ట్ బ్రాండ్ ప్రతినిధి డా మని భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సాగు వద్దు - సంప్రదాయ పంటలే ముద్దు

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 11.**మండలంలో గల వనుగుమ్మ పంచాయతీ పరిధిలోని దాబుగూడ, సంగడ, పనస గ్రామాలలో మండల వ్యవసాయశాఖ అధికారి ఎం శ్రీనివాసబాబు ఆధ్వర్యంలో గంజాయి సాగు వద్దు - సాంప్రదాయ పంటలు ముద్దు అనే అవగాహన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టరు ఆదేశాలతో రైతులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దల సమక్షంలో గంజాయి సాగు వద్దు అని, గంజాయి సాగు చేయడం చట్ట రీత్యా నేరమని ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి సాగు చేయటం వల్ల జరిగే నష్టం గూర్చి వివరించి, దానికి ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని ఇచ్చే సాంప్రదాయ పంటలు, వాణిజ్య పంటలు, కూరగాయ పంటలసాగు మేలైనవని తెలిపారు.సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులందరిచేత గంజాయి సాగుచేయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఏ సునీల్ కుమార్, వైసిపి నాయకులు కే నీలకంఠం, వార్డు మెంబర్స్ కే బుద్ధు, లలిత, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర







- ప్రజలను భాగస్వామ్యం చేయండి.
- చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచండి
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అభివృద్ధి చేయుటకు స్వచ్ఛతా ఉద్యమాన్ని చేపట్టారని, అ దిశగా ప్రతి మూడ వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర డే" కార్యక్రమాలను నిర్వహించ డం జరుగుచున్నవని, మార్చి 15వ తేదీ శని వారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియం త్రణ ఇతి వృతంగా జరగబోవు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని , చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించా రు. మంగళవారం ఆయన జీవీఎంసీ కార్పొరే టర్లు ,అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ విశాఖ కార్యక్ర మాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ వివరించిన వేస్ట్ మేనేజ్మెంట్, పారిశు ధ్య పనుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు పనితీ రును, నీటి సరఫరా విభాగం ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ కె వి యన్ రవి యు జి డి సివరేజ్ నెట్వర్క్ కవ రేజ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై వివరించిన పవర్ పాయింట్ ప్రజెంటే షన్ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తిల కించారు. చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమాలకై ప్రత్యేకంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను కూడా ఏర్పాటు చేయడమైనద న్నారు. విశాఖ నగరంలో వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహ ణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తు కార్యాచరణ దిశగా సస్టైనబు ల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రామాణికంగా త్రీ ఆర్ సెంటర్లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ-వేస్ట్, పేపర్, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవచ్చన్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ను వినియోగంలోనికి తీసుకురా వాలన్నారు. ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, వాహనాల ద్వారా తరలింపు, వాటి బరువు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిం చాలని, అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం ఆర్ ఎఫ్) కేంద్రాలను ప్రారంభించాలని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా విశాఖ నగరం మరింత సుందరంగా అభి వృద్ధి చెందడమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి పెట్టుబడులు వచ్చి రాష్ట్రం ఆర్థి కంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం పరిశుభ్రతతో నిర్వ హించాలని లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పారిశుధ్య నిర్వహణ పనుల కు, అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా డ్రోన్ సర్వేల ప్రక్రియకు ప్రణాళికలను చేపట్టాలని అదనపు కమిషనర్ సోమన్నారా యణకు చైర్మన్ సూచించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ దిశగా 3 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల కొరకు, మొబైల్ టాయిలెట్లు,బాతింగ్ క్యూబి కల్స్, అదనంగా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు కొరకు ప్రణాళికలను చేపట్టామన్నారు . నగరం లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపర చాలని, అదనపు మరుగుదొడ్ల కొరకు ప్రతిపా దనలను సమర్పించాలని ప్రధాన వైద్యాధికారికి చైర్మన్ ఆదేశించారు. నిత్యం జిందాల్ పవర్ ప్లాంట్ నుండి వస్తున్న ఎంత యాష్ ను ల్యాండ్ ఫిల్ చేస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి సతీష్ ను అడిగి తెలుసుకుని, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ పై ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజుకు చైర్మన్ ఆదేశించారు. అనం తరం గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగు తున్నందున అక్కడ నుండి తరలించాలని కా ర్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చైర్మన్ ను కోర గా, "డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్" గా రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళి కలను చేపడుతున్నారని, డంప్ యార్డ్ ప్రాం తాలు అన్నిటిని కూడా గ్రీన్ స్పేస్ లు గా పచ్చద నంతో మలిచేందుకు రానున్న రోజుల్లో ప్రక్రియ జరుగనున్నదని చైర్మన్ తెలిపారు. దేశంలోనే 4వ పరిశుభ్ర నగరంగా ఉన్న విశాఖ నగరాన్ని 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ప్రథమ స్థానం సాధనకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ము ఖ్యంగా ప్రజలు సహకరించాలని, జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టౌన్ కొత్త రోడ్డు వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ల్యాబ్ ను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని తనిఖీ చేసారు. అనంతరం కాపులుప్పా డ డంపింగ్ యార్డులో నున్న జిందాల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం పవర్ పా యింట్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంత రం బయోమైనింగ్ యార్డులో సుమారు 8 ఎకరాల్లో 4000 పండ్ల మొక్కలతో ప్రారంభించి న స్థలంలో చైర్మన్ మొక్కలను నాటి ఈ ప్రదేశం కాలుష్య నివారణకు దిక్సూచిగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా ఈ బయో మైనింగ్ యార్డ్ గ్రీన్ స్పేస్ గా నిలిచిందని ప్రశం సించారు.

ఈ కార్యక్రమాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంత లక్ష్మి, బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కార్పొరేటర్లు, జీవీఎం సీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ,, పర్యవేక్షక ఇంజనీర్లు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీ ర్లు, సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూప ర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# పేదల బియ్యంపై అక్రమార్ధుల్లా కన్ను





**గాజువాక :పెన్ పవర్, మార్చి 11:** పెదగంట్యాడ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో హార్బర్ ఎసిపి కాళిదాస్ పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల నుంచి అక్రమ పిడిఎఫ్ రైస్ రవాణా ని అరికట్టేందుకు పోలీసులు నడుం బిగించారని,

ముగ్గురిపై కేసు నమోదు వారు వద్ద నుంచి 5 టన్నుల పేదల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు

పౌర సరఫరాలకు సంబంధించిన బియ్యాన్ని కొని అక్రమార్గాన అమ్ముతున్న వ్యక్తులపై నిఘా పెడతామన్నామని, పేదల బియ్యాన్ని క్రయవిక్రయాలు చేసినవారు శిక్షార్హులని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

న్యూ ఫోర్ట్ సీఐ కామేశ్వరరావు , మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# శిరీష గారూ ...జనరల్ నియోజకవర్గంలో మీకు సీటు ఇస్తారా:ఆదివాసి పార్టీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 11:**శిరీష గారూ జనరల్ నియోజకవర్గంలో మీకు సీటు ఇస్తారా,మిమ్మల్ని గెలిపిస్తారా అని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని ఉద్దేశించి అన్నారు.రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ గిరిజనేతరులకు ఏజెన్సీలో గ ృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం దారుణమైన విషయం.గతంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి చెందిన ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఏజెన్సీలో గిరిజనేతరులు ఇళ్లు నిర్మించుకోవడానికి ఒకటిన్నర సెంట్ల భూమిని ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ వ్రాసారు.మొన్నటికి మొన్న శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలన్నారు.అయ్యన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది.గిరిజనేతరులు మాట్లాడితే ఆదివాసీలు వ్యతిరేకిస్తున్నారని,ఆదివాసీ ఎమ్మెల్యేలతో మాట్లాడిస్తున్నారని,భూబదాలయింపు నిషేధ చట్టాలైన 1/70,1/59 అని చెప్పడం కూడా ఎమ్మెల్యే శిరీషదేవికి చేతకావడం లేదు, గిరిజనేతరులు ఇచ్చిన ప్యాకేజీ తీసుకుని, వారిచ్చిన స్క్రిప్ట్ ను చదువుతున్నారంటేనే అమెకు ఆదివాసీ చట్టాలపైన కనీస అవగాహన లేదని అర్థం చేసుకోవాలని,భూబదాలయింపు నిషేధ చట్టం(ఎల్ టిఆర్ఏక్ట్) బ్రిటీష్ హయాంలో 1917 లోనే తీసుకొచ్చారని, 1959,1970 ముందు నుండే భూబదాలయింపు నిషేధచట్టం ఉందన్న విషయం తెలుసుకోవాలని,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు సూది మోపేంత స్థలం కూడా ప్రభుత్వం కేటాయించడానికి లేదు,అసలు ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వం కూడా నాన్ ట్రైబలే,ఇలాంటి ప్రజాప్రతినిధులు వల్లనే గిరిజనేతరులు ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని ఆక్రమించ్చికొంటున్నారని,ఎమ్మెల్యే శిరీషాదేవి తాను అసెంబ్లీలో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.



## విశాఖ ప్రజల మద్దతు తో పోర్టు హాస్పిటల్ ను కాపాడుకుందాం



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 11 :**పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని రిలే నిరాహారదీక్షలు 162వ రోజు సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి.జగన్ దీక్ష లో కూర్చున్న వారికి పూల్ దండలు వేసి ప్రారంబించారు మా ట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి అవ్వ డానికి పోర్టే కారణం, వేల కోట్లు రిజర్వ్ ఫ్రెండ్స్ ఉన్నా యి. విశాఖ జిల్లాలో ఉన్న అన్ని సంఘాల్ని మ ద్దతుని కూడగడతాం. ఇతర పబ్లిక్ సెక్టార్, అ సంఘటిత కార్మిక సంఘాలను మద్దతు కూడ గట్టేందుకు కృషి చేస్తాం.పోర్టు ల్యాండ్ లార్డ్ బ్యాంకులో తనకా పెట్టి అప్పులు తీసుకొచ్చి పెడతారు. డబ్బులు ఎవరు పెట్టరు అటువంటి ది మన పోర్ట్ దగ్గరే సొంత నిధులు వేల కోట్లు ఉన్నాయి. ఈరోజు విశాఖపట్నం అభివృద్ధి అ వ్వడానికి పోర్టు చాలా కీలకమైంది ప్రారంభం ఒకప్పుడు చిన్న గ్రామంలో ఉండే విశాఖను ఈరోజు మహానగరంగా పెరగడానికి పోర్టే కార ణం. ఈ సంవత్సరం 800 కోట్లు,గత ఏడాది 386 కోట్లు లాభాలతో నడుస్తుంది. ప్రస్తుతం కూడా 171.42కోట్లు వివిధ పన్నుల రూపంలో కట్టడం జరుగుతుంది. పోర్ట్ రక్షించుకునే వరకు పోరాటం కొనసాగుతున్న తెలుపుతున్నారు.

ఈ దీక్ష లో జె.సత్యనారయణ, సిహెచ్ నాయు డు, ఎల్లారావు,రాజు గోపాల్, గణేషు, శ్రీనివా సు, పైడిరాజు, శంకర్రావు ,నుకరాజు, రాఘువు లు తదితరులు పాల్గొన్నారు.

## డింగి రాయి గ్రామంలో పశు వైద్య శిబిరం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ డింగి రాయి గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ యు.రాజశేఖర్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 150 ఆవులకు ఎఫ్ఎండి వ్యాక్సిలేషన్ వేయటం జరిగింది. అలాగే 80 మేకలకు గొర్రెలకు డివామింగ్ టీకాలు వేయడం జరిగింది. పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు అర్జున్, బేర బాలయ్య, సన్యాసిరావు, గాంధీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించడం బాధాకరం

- గాజులు, వైన్ సీసాలు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కట్టడం ఏమిటి?
- ఇది హేయమైన చర్య దీన్ని ఖండిస్తున్నాం
- జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కేంద్రంలో ఉన్న ప్రజానేత దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కొంతమంది అపరిచిత వ్యక్తులు గాజులు వైన్ సీసాలు, ఇతర చెత్తాచెదారరం తో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులను కించపరిచే విధంగా విగ్రహం యొక్క చేతికి కట్టడం హేయమైన చర్య అని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ కోశాధికారి దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు.మంగళవారం ఆయన కాంస్య విగ్రహానికి కట్టి ఉంచిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలందరూ మెచ్చే నాయకుడు, ప్రజా సంక్షేమ ప్రదాత,ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన మంచి మనసున్న గొప్ప నాయకుడి విగ్రహంపై ఉన్న చేతి పై ఈ విధంగా కట్టడం చాలా దుర్మార్గమని, ఇటువంటి దుశ్చర్యకు పాల్పడటం బాధాకరమని, దీనిపై జీకే విధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా ఎవరైతే ఈ విధంగా ప్రవర్తన చేశారు వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ కోరుతామని ఆయన తెలిపారు.

# అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నా ణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, విజయనగరం మార్చి 11.** :జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 11న పరిశీలించి, అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నా ణ్యతతో అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయ భవనంపై వర్షాలు కారణంగా వచ్చే లీకేజీలను నియంత్రించేందుకు చేపట్టినమరమ్మ త్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వర్షపు నీరు స్లాబ్లోకి దిగి పోకుండా చేపట్టిన చర్యలను అధికారులను,టెక్నీషియ న్స్ ను అడిగి తెలుసు కున్నారు. మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు కార్యాలయం లోగల వీడియో కానాఫేన్సులో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వీడియో కానాఫేన్సు హాలుకు సీలింగును ఏ ర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను చేపట్టి, త్వరితగతిన వీడియో కానాఫేన్సు హా లును వి.సి.లు నిర్వహించేందుకు అందుబా టులోకి తీసుకొని రావాలన్నారు. అనంతరం, పోలీసు కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి, భవనం చుట్టూ కూడా అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు చేయాలన్నారు. పోలీ సు కార్యాలయ ప్రాంగణంలోగల కమాండ్ కంట్రో ల్, కో-ఆపరేటివ్ బిల్డింగును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతా ల్లో అమర్చిన సిసి కెమెరాలను కమాండు కంట్రోల్కు అనుసంధానం చేయాలన్నారు. నేర నియంత్రణ, కేసుల ఛేదనకు సిసి ఫుటేజులను పెద్ద టివిల్లో పరిశీలించే విధంగా కమాండు కం ట్రోల్ రూంలో పెద్ద ఎల్.ఈ.డి. టెలి విజన్లను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఏఓ పి.శ్రీని వాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్. వి.ఆర్.కే.చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సిం హమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్ ఎన్.గోపాలనా యుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ: క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 11**: తూర్పు నియోజకవర్గం 13వ వార్డు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు, వెలగపూడి రామకృష?బాబు ఆదేశాలు మేరకు వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి. లక్ష్మీపార్వతి నగర్ కనకమాలక్ష్మి నగర్ పాండురంగపురం జై భీమ్ నగర్ ప్రాంతాలలో బూత్ కన్వీనర్లు సభ్యత్వ కార్డ్ లను పంపిణి చేసారు.కార్యక్రమంలో ఓశెట్టి గురుమూర్తి, ఎస్ కె పీరుబాబు,నెల్లి అప్పారావు, చింతలపూడి నాగేశ్వరావు, పాల్గున్నారు,

## పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవం



**గాజువాక :పెన్ పవర్ , మార్చి 11:** శ్రీ పైడిమాంబ ఆలయం నందు పెదమడక శివారు గ్రామంఅగనంపూడి ఆర్ హెచ్ సి-2 ఆరాధ్య దేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవం గోడ పత్రిక పెదమడక గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు . మార్చి 10 తారీకు నుండి 18 తేదీ వరకు జాతర , అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 వ తారీఖున అమ్మవారు అనుపు కార్యక్రమం నిర్వహించినట్లు. జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ,అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి సాంస్కృతి కార్యక్రమాల్లో , జాతర మహెూత్సవంలో పాల్గొనాలని భక్తులను , గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ విందుల నారాయణరావు, విందుల సతీష్, మోటూరు రమణ,మజ్జి శ్రీను, గంతకోరు అప్పారావు, అమరపిన్ని వరహాలరావు,కరణం సన్నీ,కాయల నరసింగరావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలి

- ఇనాం భూ సమస్యతో రైతులకు ఇక్కట్లు
- పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వం చొరవ తీసుకోవాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, మార్చి 11 :**
భీమిలి నియోజవర్గంలోని ఇనాం భూములపై రైతులకు యాజమాన్య హక్కులు కల్పించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ అనేక ఏళ్లుగా ఈ భూముల్లో రైతులు అనుభవంలో ఉన్నప్పటి కీ పిల్లల పెళ్లిళ్లు, చదువులకు ఉపయోగపడడం లేదన్నారు. ప్రభుత్వ జోక్యం చేసుకుని ఇనాం సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారాన్ని చూపిస్తే రైతులకు యాజమాన్య హక్కులు లభిస్తాయని తెలిపారు. దీని కోసం ఇప్పటికే రెవిన్యూ మంత్రి తో చర్చించానని, అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇనాం భూ సమస్యకు ఫుల్ స్థాప్ పెట్టాలన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు విధిగా సమయపాలన పాటించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ ఏ. లక్ష్మీదేవి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 11:** అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని గూడెం కొత్తవీధి మండల ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి సూచించారు. మంగళవారం సిడిపిఓ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రంలో ఉండాలని, పిల్లల బరువులు, ఎత్తులు కరెక్టుగా తూచి,కోలచి రిజిస్టర్ లో నమోదు చేయాలని,ప్రీ స్కూల్ కు పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలందరికీ ప్రీ స్కూల్ విద్యను అందించాలని, మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గరవేతులు డెలివరీ సిద్ధంగా ఉన్న వారిని బర్త్ వెయిటింగ్ హెూమ్ కి తరలించారని సూచించారు. లబ్ధిదారులందరికీ టి హెచ్ ఆర్ సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వలసమ్మ, మోహిని, కృష?కుమారి,రామలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 11.**రాష్ట్ర శాసనసభలో చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గిరిజనేతరులకు అనుకూలంగా మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందరరేగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనట్టువంటి గిరిజన ఎమ్మెల్యే గిరిజన ప్రాంతంలో బ్రతుకుతున్న గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చేయాలని అసెంబ్లీలో మాట్లాడడం రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన చట్టాలు,హక్కులను భంగం కల్పించడమే అని, ఇది గిరిజనులకు అవమానకరమని అన్నారు. ప్రభుత్వ విధానం వల్ల గిరిజన చట్టాలు, హక్కుల కనుమరుగవుతున్న సందరరేలో గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేయక గిరిజన ఎమ్మెల్యే అయ్యుండి అసెంబ్లీలో ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. గత నెల అసంబ్లీ స్పీకర్ అయ్యన పాత్రుడు వ్యాఖ్యలు, నేడు శిరీష దేవి వ్యాఖ్యలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ప్రకటనలు చేయిస్తూ, గిరిజనుల హక్కులను హరిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. గిరిజన చట్టాలు, హక్కులపై ఎటువంటి గౌరవం ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి అసెంబ్లీలో ప్రకటన చేయాలనీ, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన ప్రజా ప్రతినిధుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తన మాటలను వెనక్కు తీసుకోకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య సేవలు అనంతరం కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ



**అనంతగిరి పెన్ పవర్ మార్చి 11.** కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్య రాలు కే. లక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు పాల్గొని మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 14 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, విద్యార్థులతో పాటు గిరిజనులకు కూడ కళ్ళద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, సుమారుగా 3 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, మండలంలో కంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఆనంత గిరి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో కంటి వైద్య సేవలు పొంది వైద్యురాలు సూచనలు మేరకు కంటి అద్దాలు పొందగలరని ఆయన అన్నారు. అలాగే కొత్తవలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొర్రా అప్పలస్వామి, మంద్య కెడ్డి సుబ్బారావు, ప్రధాని సామర, ఎస్. సింహాచలం, ఆశా వర్కర్ పి. లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్వాధీనంలో హయాగ్రీవ భూములు





సుదీరెపోరాటానికి తెరదించిన ప్రభుత్వం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 11**:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎండాడ లో ఉన్న హయగ్రీవ భూముల లను ప్రభుత్వ అధికారులు స్వాధీన పరుచుకున్నారు.ఎండాడలో హయగ్రీవ డెవలపర్స్కు కేటాయించిన 12ఎకరాల 51 సెంట్ల భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వంజీవో జారీచేసింది. ఓల్డేజ్ హెూం నిర్మాణంపేరుతో భూమిని తీసుకుని తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్టువిచారణలో వెల్లడైంది.దీంతో వెంటనే ఈ భూమినీ స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి సిసోడియా.
ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు రూరల్ తహసిల్దార్ పాల్ కిరణ్ తమ సిబ్బందితో కలిసి ప్రభుత్వ భూమిగా నిర్ధారణచేస్తూ బోర్డులు పాతి చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.హయగ్రీవ భూముల పరిరక్షణ ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు తమ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు.

## జనసేన పార్టీ ఆవిరావే దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్షించిన డాక్టర్ వంపూరు గంగులయ్య





**స్టాప్ రిపోర్టర్, పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 11:** జనసేన పార్టీ 12వ ఆవిరావే దినోత్సవ కార్యక్రమాలు ఈనెల 14వ తారీఖున పిఠాపురం సమీపంలోని చిత్రాడాలో ఘనంగా నిర్వహించడానికి జనసేన పార్టీ నాయకత్వం సన్నాహాలు చేస్తుంది. ఇందులో భాగంగా అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ డాక్టర్ వంపూరు గంగులయ్య సాంస్కృతిక విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అంతర్రాష్ట్ర నృత్య కళారూపాలు, సంప్రదాయ సంగీతంతో ప్రముఖ రాష్ట్ర కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ గురించి డాక్టర్ వంపూరు గంగులయ్య సమీక్షించారు. జనసేన పార్టీ అగ్రనాయకత్వంతో సమావేశమయ్యారు. వారి నుండి పలు సూచనలు సలహాలు స్వీకరించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, హరి ప్రసాద్, వీర మహిళలు తదితరులతో భేటీ అయ్యారు.

# యువత పక్షాన వై.సి.పి గళంమెత్తనున్నట్లు వెల్లడి

- యువత పోరు విజయవంతం చేద్దాం !
- నిరుద్యోగులకిచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి.
- పార్టీ ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, మార్చి 11** :అన్ని జిల్లా కేంద్రాల్లో యువత తరపున వైయ స్సార్సీపి మార్చి 12వ తేదీన జరగనున్న యువ త పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని దక్షిణ నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమా ర్ పిలుపునిచ్చారు. ఆసీలమెట్ట కార్యాలయం లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి విడుదల చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలు యువతకు అందించారన్నా రు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలో మంజూరు కాగా నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటన్నిటిని ప్రైవేటీ కరణ చేసేందుకు సిద్ధపడుతుందన్నారు. తక్షణ మే ప్రభుత్వం వారిని ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భ ృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆనాడు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టారని గుర్తు చేశా రు. పై మూడు అంశాల పై యువత పక్షాన వైఎస్ఆర్సిపి గళంమెత్తనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులకు అధికారంలోకి వచ్చిన వెంటనే పిఆర్సి అమలు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఉన్న ఉద్యోగులకే సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారని, ఇక యువత ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రెడ్ బుక్ రాజ్యాంగం, కక్షపూరిత రాజకీయాలు విడనాడి యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన హామీ లు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్,29 వ వార్డ్ అధ్యక్షు లు పీతల వాసు, 39వ వార్డ్ అధ్యక్షులు మరి యు సౌత్ బూత్ కమిటీ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ మహిళా అధ్యక్షులు వాసుపల్లి బం గాయమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు వెంకటర మణ, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షకిల్, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, వై స్సార్సీపీ సీనియర్ నాయకులు సాగర్, కోరాడ సురేష్, బుల్లెట్ రవి, సంతోష్, రాజు,రఫి,దుర్గ, మాలతీ,నారాయణ మూర్తి,శకుంతల,దుక్క గోపి,బొడ్డు దానరాజ్,గోరపతి శివ,పడాల సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం.-సిపిఎం.



**అరకులోయ పెన్ పవర్ 11** :మండలంలో మాడగడ పంచాయతీ జాతరవలస, కుసుమగూడ మెచ్చగూడ గ్రామాలలో మంగళవారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ గ్రామాలలో రోడ్డు రహదారి ప్రధానమైన సమస్య తీవ్రంగా ఉందని వారు మంగళవారం ఒక పత్రిక ప్రకటనలు తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో అత్యంత వెనుకబడిన పీవిటిజి తెగల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమని వారు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని, అభివ ృద్ధికి దూరంగా జాకరవలస ఆదిమజాతి గిరిజనులకు అభివ ృద్ధిలో భాగస్వామ్యం చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జాకరవలస (కుసుమ గూడ) మెఛగూడ గ్రామాలకు రోడ్డు సమస్యతో రక్షిత మంచినీరు సమస్య కూడా వేసవిలో వెంటాడుతున్న పరిస్థితీ, గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక కష్టాలకు ఆదిమజాతి గిరిజనులు ఎదుర్కొంటున్నారు. కలుషిత నీరు తాగి అనారోగ్యానికి పాలవుతున్నారని వారు తెలిపారు. అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్డు సౌకర్యం కల్పించినట్లయితే పీఎం జన్మన్ గ ృహనిర్మాణాలు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇల్లు నిర్మించుకోనె సొంత డబ్బులతో రోడ్డు నిర్మించుకొని కొంత దూరం లారీలతో ఇసుక ఇటుక తీసుకువెళ్లి మార్గమధ్యం నుండి కూలీలను పెట్టుకుని గ్రామం వరకు మోసుకు వస్తున్న దుస్థితి చాలా బాధాకరం అని వారు తెలిపారు. ప్రభుత్వము వెంటనే స్పందించి జాకరవలస (కుసుమగుడా) గ్రామాలకు రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిలో బంగారు రాజు. కిలో సత్యారావు. కిలో అనూష. కిలో సూరిబాబు. కిలో శ్రీను. మర్రి భీమ. వంతల అప్పారావు. సన్యాసిరావు, వంతల అప్పన్న, వంతల వెంకట్, కుర్రా అప్పలరాజు కె.హరి,కె. సుబ్బారావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ

- చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం
- ఏ డి ఆర్ ఆళ్ల అప్పలస్వామి.



**చింతపల్లి ,పెన్ పవర్, మార్చి 11**:చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈనెల 17 నుండి 24 వరకు శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై గిరి రైతులకు ఏడు రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ డి ఆర్ డాక్టర్ .ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతీయ తేనెటీగల బోర్డు సౌజన్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన రైతులకు ఏడు రోజులపాటు శాస్త్రీయ తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ కల్పిస్తున్నామన్నారు. ఉత్సాహవంతులైన రైతులు మరియు మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల రైతులు తమ ఆధార్ కార్డుతో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత శిక్షణకు సంబంధించి సమన్వయకర్త సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ .బి.ఎన్ సందీప్ నాయక్ (98855112564) సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

## బలపం పంచాయితీలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

### పంచాయతీరాజ్ నిధులతో 5.70 లక్షలు
### బలపం సర్పంచ్ రమేష్ నాయుడు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 11:**- మండలంలోని మారుమూల బలపం పంచాయతీలోని అదే గ్రామంలో సుమారు రూ.5.70 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ కె రమేష్ నాయుడు ప్రారంభించారు. మంగళవారం స్థానిక ఎంపీటీసీ బచ్చలి మచ్చమ్మ, కూటమి నాయకులు, వైకాపా నాయకులతో కలిసి గ్రామంలోని 141 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణంతో ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేటి నుంచి రహదారి సమస్య పరిష్కారం అయిందని, దీంతో గ్రామస్తులు అంత హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రహదారి నిర్మాణానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు చిట్టీమ్మ, వైకాపా నాయకుడు బాబురావు కూటమి నాయకులు గబులంగి అప్పారావు, బచ్చలి నారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిరంజీవి, గ్రామస్తులు వండలం రాజారావు, గిరి, రమణ పిసా కమిటీ సభ్యులు చిట్టిబాబు, లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాల కెవిపిఎస్ ప్రచారం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి11**:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతోత్సవాలు కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగనున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం నాడు 28వ వార్డు భానోజీ నగర్ ప్రాంతంలో ప్రజల్లో రాజ్యాంగం పట్ల అవగాహన కలిగిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ నాయకులు వై రాజు మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనంతగా రాజ్యాంగ పరిరక్షణ ఇప్పుడు కీలకంగా మారిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్, సంఘపరివార్, ఆడిందే ఆటగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మనస్మృతి ఎజెండాను ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పత్రిక ప్రకటనల్లో రాజ్యాంగంలో మూల సూత్రాలైనటువంటి సామ్యవాదం లౌకికవాదం పదాలను తొలగించడం బట్టి బిజెపి ప్రభుత్వం ఎంత నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. ఈ కాలంలో మైనార్టీ మతాలపై దాడులు, దళితులు అనగారిన వర్గాలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని స్వాతంత్ర దర్యాప్తు సంస్థలను ఎలక్షన్ కమిషన్ ను ఆఖరికి కోర్టులను కూడా బిజెపి ప్రభుత్వం ప్రభావితం చేస్తూ తన హిందుత్వ ఎజెండాని ముందుకు తీసుకెళ్తుందని అన్నారు.సినిమా యాక్టర్ ల ద్వారా, సినిమాల ద్వారా, గుళ్లను తమ హిందుత్వ ఎజెండాకు కేంద్రాలుగా మార్చుకొని సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో ప్రజలను ప్రలోభ పెట్టి అన్య మతాలపై వివక్ష రేగేలా రెచ్చగొట్టే కుట్రలు జరుగుతున్నాయని వీటిని ప్రజలు శ్రద్ధగా గమనించి రాజ్యాంగ మూల సూత్రాలైనటువంటి లౌకికవాదాన్ని సామ్యవాదాన్ని పరిరక్షించుకుంటూ మన దేశానికే ప్రత్యేకమైనటువంటి భిన్నత్వంలో ఏకత్వాన్ని నిలబెట్టుకోవడానికి కృషి చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రాజ్యాంగ పరిరక్షణ వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం సుబ్బారావు, నర్సింగ్ రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.డీ.జే .కోర్టు సంచలన తీర్పు

- నిందితుడికి కఠిన కారాగార జీవిత ఖైదు
- నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికి రూ.3,00,000/




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం మార్చి 11.** :ఒక వ్యక్తిని తీవ్రముగా గాయపరచి, అతని మరణానికి కారణమైన ఘటనలో 2 ఏ డీజే కోర్టు సంచలన తీర్పు,నిందితుడికి కఠిన కారా గార జీవిత ఖైదు, నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికి రూ.3,00,000/- జరిమానా విధి స్తూ తీర్పు వెలువరించిన గౌరవ న్యాయస్థానం 2021 వ సంవత్సరములో ఆగస్టు నెలలో బాధి తుడు తన భార్యకు రాత్రి 08:30 గంటల ప్రాం తంలో ఫోన్ చేసి తనను నిందితుడైన కొండవీటి శివ కర్రతో కొట్టి తలపై గాయపరిచాడని, తాను కదలలేని స్థితిలో ఉన్నట్లు తెలుపగా, బాధితు డు భార్య ఘటనా స్థలానికి చేరుకుని, అతని భర్త బాధితుడు ను ఇంటికి తీసుకువెళ్ళినది, మరుసటి రోజు బాధితునకు రెండు సార్లు ఫిట్స్ రాగా 108 వాహనము ద్వారా కే.జి.హెచ్ కు తరలించగా, వైద్యులు తలలో గాయం అయిన దనీ, చికిత్స చేయవలసి ఉన్నదని తెలుపడం జరిగినది, కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఊర్వశీ జంక్షన్ దగ్గరలో జరిగిన పై ఘటనలో బాధితుడు చికిత్స పొందుతూ మరణించడం జరిగినది, బాధితుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది, విచా రణ అనంతరం నేరం రుజువు కావడంతో గౌరవ కోర్టు వారు పై సంచలన తీర్పు విధించడం జరిగినది.ఈ కేసులో గౌరవ 2 ఎడిజే కోర్టు జడ్జి సి.కే.గాయత్రీ దేవి కంచరపాలెం పోలీసు స్టేషన్, క్రైమ్ నెంబర్.649/2021, సెక్షన్ 302 ఐపీసీ సెక్షన్ 60 పైన235 (2) క్రైమ్ పీసీ. నందు నింది తుడు కు కఠిన కారాగార జీవిత ఖైదు మరియు నష్ట పరిహారంగా బాధితుని కుటుంబానికిరూ.3, 00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరిం చిన న్యాయస్థానం.

## కోనేటి నిండా నీటిని నింపడం ఒక జల యజ్ఞమే

నేడు అనంతపద్మనాభస్వామి తెప్పోత్సవం చూద్దాం రారండి



**పద్మనాభం. పెన్ పవర్, మార్చి 11** :మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో వేంచే సియున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి బుధవా రం జరుగునున్న చెప్పొచ్చు ఒక కార్యక్రమాన్ని భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నా రు. ఈ కార్యక్రమాన్ని ఆలయం లో నానాజీ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కా ర్యక్రమాన్ని ఎంపీపీ రాంబాబు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం మంచి వ్యాసవైన నా కన్నయ్య కోనేరులో చుక్క నీరు లేకపోయినా వారం రోజు లుగా నీటిని ఏర్పాటు చేస్తున్నారు. కోనేటినిం డా నీటిని నింపడం ఒక జల యజ్ఞమే.

ఈ కార్యక్రమానికి భక్తులు సహకారం ఉండాలని ఆయన కోరుతున్నారు. చెప్పొచ్చు ఒక కార్యక్ర మాన్ని ఘనంగా ఏర్పాటు చేయాలని అన్ని ఏ ర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతున్నారు.

## పిఠాపురం సభకు జన సైనికులు తరలి రావాలి-సువర్ణ రాజు



**గోపాలపురం,పెన్ పవర్, మార్చి 11:**పిఠాపురంలోని చిత్రాడలో ఈనెల 14నజరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ మహోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జనసేన సైనికులు తరలిరావాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు కోరారు. నియోజకవర్గంలోని నల్లజర్ల గ్రామంలో మండల జనసేన పార్టీ సమావేశం మండల శాఖ అధ్యక్షులు బాపిరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సువర్ణరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధిక మెజార్టీతో విజయం సాధించిన అనంతరం ఏర్పాటు చేసే మొట్టమొదటి ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలానికి రెండు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అందరూ 14వ తేదీ ఉదయం ఏడు గంటలకు దేవరపల్లిలో గల డైమండ్ పార్క్ వద్దకు చేరుకోవాలన్నారు. అక్కడికి వచ్చే మిగిలిన నియోజకవర్గాల నాయకులతో కలిసి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న సమావేశం జరిగే ప్రదేశానికి వెళ్లడం జరుగుతుందన్నారు. జనసేన సైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మన పార్టీ సత్తా నిరూపించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం మొత్తం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వైపై ఎంతో ఆశతో ఎదురు చూస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలిగిన సత్తా కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ని కొనియాడారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, సత్తిబాబు, శివకృష్ణ, శ్రీను, కిషోర్,రమేష్, సింథల్ కుమారి, సాయి తేజ, రుద్ర శ్రీను, ఐటీ కోఆర్డినేటర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం.

ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు.

**చింతపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 11** చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమంనిర్వహించబడుతుందని ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మండల పరిషత్ కార్యాలయం, మరియు మండల తాసిల్దార్ కార్యాలయంలో సమస్యలపై అర్జీలు పెట్టుకోవచ్చు అన్నారు. సమస్యలను ఆర్జీల రూపంలో నేరుగా మండల అభివృద్ధి అధికారికి, మండల తహసిల్దార్ కి అందజేసి పరిష్కారం పొందవచ్చు అన్నారు. మీకోసం కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు ఉంటుందన్నారు. మండలంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన కోరారు.

## రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారు

- టిడిఆర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోండి.
- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ .ప్రభాకర రావు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 11** : మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో రోడ్డు విస్తరణ చేపట్టు కార్యక్రమము నందు స్థలాన్ని కోల్పోయినవారు టి.డి.ఆర్ పోర్టల్ లో సిటిజన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని, యూసర్ వేలిడేషన్ కొరకు ఆధార్ కాపీ, యూసర్ రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు మీ యొక్క ధరఖాస్తు సమర్పించవలసినదిగా కోరడమైనదని జీవీఎంసీ ఇన్చార్జి కమి షనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రిక ప్రకటన ద్వారా మంగళవారం తెలి పారు ,ఆ విధముగా యూజర్ వేలిడేషన్ పూర్తి అయిన పిదప, రోడ్డు విస్తరణలో స్థలము కో ల్పోయినవారు వారి పూర్తి యాజమాన్య హక్కు వివరముల, టి.డి.ఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనదన్నారు.అలా నమోదు చేసుకొన్న తదుపరి, నిబంధనలు ప్రకా రము సదరు ధరఖాస్తు పరిశీలించి టి.డి.ఆర్ ఇచ్చు విషయమై తదుపరి చర్యలు తీసుకొనబ డునన్నారు. ఈ విషయము నందు ఏ విధమైన సహకారము కావలసినయెడల సంబందిత జోనల్ కార్యాలయాలలో వున్న అసిస్టెంట్ సిటీ ప్లానర్ లను మరియు జి.వి.యం.సి ప్రధాన కార్యాలయము నందు డిప్యూటీ సిటీ ప్లానర్ లను సంప్రదించవలసినదిగా పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులకు దుస్తులు,పండ్లు పంపిణీ.




**కె గంగవరం పెన్ పవర్ మార్చి 11 :** సమాజంలో మనిషై పుట్టిన ప్రతి ఒక్కరు సాటి మనిషికి సహాయం చేయాలని,అపుడే ఆత్మ సంతృప్తి కలుగుతుందని,అందుకే మానవ సేవే -మాధవ సేవగా పెద్దలు చెబుతారని "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.రామచంద్రపురం సువార్త పేటలో కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా అంగవైకల్యం,నివారణ మరియు చికిత్స కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అన్ని జన్మల్లో మానవ జన్మ అతి పవిత్రమైనదని, కష్టంలో,ఆపదలో ఉన్న సాటి వారికి సహాయం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు.కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.లెప్రసి కాలనీలో ఉన్న సమస్యలన్నిటిని తక్షణం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సువార్తపేట కాలనీలో నివాసం ఉంటున్న 36 బాధిత కుటుంబాలకు వారి అనారోగ్యం రీత్యా వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా పది రోజుల్లోగా వేయిస్తానని సత్యం హామీ ఇచ్చారు.టెన్త్ పైబడి చదువుకున్నవారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇతర ఏ సమస్యలున్న నేరుగా మంత్రి సుభాష్ లేదా తమ ఫౌండేషన్ ను సంప్రదించాలని సూచించారు. అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజల ఋణం తీర్చుకునే క్రమంలో పలు సేవా కార్యక్రమాలు మంత్రి సుభాష్ తమ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం అవగాహన ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.గతంలో పదివేల మందిలో 120 లెప్రసీ కేసులు నమోదు అయ్యేవని, ప్రస్తుతం పదివేల మందిలో కేవలం ఒక కేసు మాత్రమే నమోదవుతుందన్నారు.ప్రభుత్వం 1988 సంవత్సరం నుంచి మల్టీ డ్రగ్ థెరపీ (%వీఋ%) మందులు అందుబాటులోకి తెచ్చాక వ్యాధి నమోదు సంఖ్య గణనీయంగా తగ్గాయన్నారు.కుష్టు వ్యాధి లక్షణాలు కనిపిస్తే తక్షణం సమీప ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సమకూర్చిన దుప్పట్లు,దాతలు సమకూర్చిన పండ్లు,రొట్టెలును ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఉద్యోగ విరమణ పొంది కూడా సమాజ సేవ చేస్తున్న కూటమి నాయకులు గొల్లపల్లి కృష్ణ, పి కృష్ణారావులను ముఖ్యఅతిథి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. సమాజంలో వివక్షతకు గురి అవుతున్న తమను అక్కున చేర్చుకుని అన్ని విధాల సహాయం చేస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, మున్సిపల్ డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్, లెప్రసీ జిల్లా నోడల్ అధికారి చిక్కాల సూర్యరావు, ఫిజియోథెరపిస్ట్ రంగనాథం,గౌరీ శంకర్, జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని సన్నిధిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు



**అన్నవరం, పెన్ పవర్, మార్చి 11 :** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నూతి వెంకట రమణ దంపతులు కాకినాడ జిల్లా అన్నవరం సత్యదేవుని సన్నిధికి మంగళవారం విచ్చేశారు. అన్నవరం వచ్చిన వారికి దేవస్థానం ఈవో సుబ్బారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల వ్రతమాచరించిన అనంతరం న్యాయమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యంత్రాలయం వద్ద ప్రత్యేకంగా వేద పండితులు గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘణపాటి, చిట్టి శివ తదితరులు ఆశీర్వచనములు అందించారు. ఈవో సుబ్బారావు న్యాయమూర్తి దంపతులకు స్వామివారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందజేశారు.

## ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటు వల్ల కొత్త పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం

రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11** :ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటు వల్ల కొత్త పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు.ఈ విషయం పై ఆయన రాజ్యసభలో లేవనెత్తిన ప్రశ్నకు సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంత్రి సుషరి శోభా కరంద్లజె సమాధానం ఇస్తూ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద దేశవ్యాప్తంగా పార్కుల అభివృద్ధికి ప్రభుత్వం మద్దతు అందిస్తోంది అని,ఈ పథకం ద్వారా పరిశ్రమల స్థాపన, ఉత్పత్తి సామర్థ్య విస్తరణ, ఉద్యోగ అవకాశాల పెంపు వంటి లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆర్థిక సహాయం అందజేస్తోంది అని తెలిపారు .ఆంధ్రప్రదేశ్‌లో ఎం ఎస్ ఎం ఈ అభివృద్ధి కొరకు ఇప్పటికే ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఆమోదం పొందాయని తెలిపారు.దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా మూడో స్థానంలో ఉందని.వీటిలో 18 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని,14 ప్రాజెక్టులు పూర్తయ్యాయని తెలిపారు.దేశవ్యాప్తంగా తమిళనాడు రాజస్థాన్ ఒకటి రెండు స్థానాలలో ఉన్నాయని మూడవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని తెలిపారు.తమిళనాడు %-% 54 (1వ స్థానం)రాజస్థాన్ %-% 36 (2వ స్థానం)ఆంధ్రప్రదేశ్ %-% 32 (3వ స్థానం)తెలంగాణ %-% 25 తదుపరి స్థానాల్లో ఉన్నాయి అని తెలిపారు.కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టులు:తూర్పు గోదావరి %-% పెద్దాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఒకటి పూర్తిఅయ్యింది.కాకినాడ రూ.1330 కోట్లతో( జి ఓ ఐ గ్రాంట్ 931 కోట్లు) పెద్దాపురం వద్ద ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ డెవలప్మెంట్ నిర్మాణ దశలో ఉంది.తూర్పు గోదావరి రాజానగరం మండలం కలవచర్ల వద్ద కొత్త గ్రీన్ ఫీల్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ నిర్మాణ దశలో ఉంది.ఈ పార్కుల అభివృద్ధి వల్ల స్థానిక పారిశ్రామికవేత్తలకు మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు కొత్త పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. ఎం ఎస్ ఎం ఈ రంగంలో మరింత అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు కొనసాగనున్నాయి అని తెలిపారు.ద

## తొలుతమహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా పయనింపచేసింది టిడిపి ప్రభుత్వమే: బొదిరెడ్డి గోపి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 11:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు పరిపాలించిన తెలుగుదేశం పార్టీ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా పయనింపచేసిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పట్టణ టిడిపి అధ్యక్షుడు భోగి రెడ్డి గోపాలక ృష? అన్నారు.ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా సంఘాలు పలువురు మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మహిళలకు అన్ని విధాల అన్యాయంచేసిందని పునరుదౌటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారం చేపట్టిన ఇచ్చిన హామీలకు మించి వెంటనే 2025 బడ్జెట్ సమావేశాల్లో మహిళలకు 4332 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మహిళలకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమని ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఇప్పటికే 10 కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందని,దానిలో భాగంగా అరకు టీ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను వ్యాపార రంగాలలో భాగ్య స్వామ్యం చేయనుందని వచ్చే ఉగాదికి పి 4 అని కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఒక మహిళను పారిశ్రామికవేత్తగా తయారు చేసే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.ఒక మహిళగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ నియోజకవర్గంలో మహిళలు,డ్వాక్రా సంఘాల పట్ల ఆమె ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరిపాలన సాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి అభివ ృద్ధి కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ, ఆనంతారపు రాజు,పెంద్ర శ్రీను,సామంతుల గోపి,కోరాడ క ృష?,బుగతా శ్రీను, కూటమి నాయకులు, కార్యకర్తలు, పలు మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

## వివక్షత లేని సమాజ నిర్మాణానికి విద్య మూలం-ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 11.** సమాజంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చేది విద్యేనని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం జరిగిన శాసన సభలో ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడారు. గోపాలపురం నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అధికంగా ఉన్నారన్నారు. వారు అన్ని విధాల అభివ ృద్ధి చెందాలంటే స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ వంటివి ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నారని ఆయన చేసే ప్రతి పనికి తమ మద్దతు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ 117 జీవో విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడానికి లోకేష్ క ృషి చేయడం అభినందనీయం అన్నారు. విద్య ద్వారానే మనిషి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలనన్నారు. అట్టడుగు స్థాయిలో ఉన్న వర్గాల వారికి విద్య ద్వారానే ఒక గుర్తింపు, గౌరవం, హోదా లభిస్తుంది అన్నారు. నేడు సామాన్య కుటుంబాలకు విద్య ఆర్థిక భారం అయింది అన్నారు. ఆర్థిక వెనుకబాటుతనం కారణంగా అట్టడుగు వర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల పైనే ఆధారపడి ఉన్నారన్నారు. ప్రభుత్వం తీసుకునే మార్పు ఆయా వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో పాటు మానసిక శారీరక ఎదుగుదల దోహదపడుతుందన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మోయలేని పుస్తక భారాన్ని తగ్గించాలన్నారు. ఆటపాటలు కలలతో కూడిన స ృజనాత్మకమైన విద్య అనేక రుగ్మతలను రూపుమాపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య ప్రక్షాళన విధానాన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో సైతం పకడ్బందీగా అమలయ్యేలా చూసి విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి మానసిక పరిపక్వతను పెంచే విధంగా విద్యాశాఖ మంత్రి చూడాలన్నారు. అందుకు మా అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు.

## కల్లేపల్లి రాజేష్ సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు





**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 11:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై రాజేష్ కల్లేపల్లి యుఎస్ఏ ఆర్థిక సహకారంతో జగ్గంపేట, కాట్రావులపల్లి గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈసందరరేగా మంగళవారం జగ్గంపేట క్షత్రియ ఫంక్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జగ్గంపేట పోలీస్‌స్టేషన్ లో సీసీ కెమెరాల మోనటరింగ్ యూనిట్ ను టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. అనంతరం క్షత్రియలో జరిగిన ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కల్లేపల్లి రాజేష్ బావ శంకర్, స్నేహితుడు పవన్ మాట్లాడుతూ సీసీ కెమెరాల కోసం జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు ఒక సందరరేలో అడిగారన్నారు. ఈ విషయాన్ని రాజేష్ కల్లేపల్లితో సంప్రదించకుండానే సీసీ కెమెరాలు ఇస్తామని చెప్పి కాట్రావులపల్లిలో కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామన్నారు. ఆహామీ మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాల వల్ల ప్రమాదాలు జరిగిన వెంటనే ఎలా జరిగిందో తెలుస్తుందని, నేరాలు అరికట్టడానికి ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాలు అడ్డగానే రూ.7 లక్షలు వెచ్చించి జగ్గంపేట, కాట్రావులపల్లిలోని ముఖ్యకూడళ్లలో సీసీ కెమెరాలు అమర్చినందుకు కల్లేపల్లి రాజేష్ కు పోలీసు శాఖ తరుపున క ృతజతలు తెలిపారు. అనంతరం సీఐ, ఎస్ఐలను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పిట్ట సుగుణరావు, కంటే బుల్లబ్బు, నూనె నాగేశ్వరరావు, కరిచర్ల సత్తిబాబు, తోలాటి వీరబాబు, తార్శి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి అదృశ్యాన్ని గంటల వ్యవధిలోనే ఛేదించిన గోకవరం పోలీసులు




**గోకవరం పెన్ పవర్ మార్చి 11:** అద ృశ్యమైన బాలుడి ఆచూకీ గంటల వ్యవధిలోనే ఛేదించినట్లు స్థానిక ఎస్సై విఎస్వి పవన్ కుమార్ తెలిపారు. స్థానిక వేలంపేటకు చెందిన రామోజీ దుర్గా వీర వెంకట సతీష్ ను తల్లిదండ్రులు మందలించారన్న కారణంతో గత సోమవారం ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోవడం జరిగింది .బాలుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా బాలుడి ఆచూకీ గంటల వ్యవధిలోనే కనిపెట్టి బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల మానసికస్థితిని అర్థం చేసుకొని వారికి ధైర్యం చెప్పి తగిన భరోసా ఇవ్వాలని పరీక్షల సమయంలో పిల్లలపై చదువుతాలుకా ఒత్తిడి లేకుండా ఓ కంట కనిపెడుతూఉండాలని ఎస్సై పవన్ కుమార్ తల్లిదండ్రులకు హితవు పలికారు.

## నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ 14 రోజు రిమాండ్ విధించిన కోర్టు

**సీతానగరం, పెన్ పవర్, మార్చి: 11:**నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని సీతానగరం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించగా నిందితునికి కోర్టు రిమాండ్ విధించింది.వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం మండలంలోని అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన ఉల్లింకుల రామకృష్ణ అనే వ్యక్తి గ్రామ శివారులో అక్రమంగా నాటు సారా తరలిస్తుండగా సీతానగరం పోలీసులు పట్టుకుని అతని వద్దనుండి 70 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. మండలంలో పేకాట ,గుండాట, వంటి జూదాలు, నాటు సారా వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి. రామ్ కుమార్ తెలిపారు.

## బాక్సింగ్ క్రీడాకారినికి "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆర్థిక సహాయం.



**కె గంగవరం పెన్ పవర్ మార్చి 11 :** క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని,విద్యతోపాటు క్రీడలకు కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నదని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం నుంచి అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పేద కుటుంబానికి చెందిన వడ్డాది నళినికు "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా బాక్సింగ్ పోటీలకు సంబంధించిన ఫీజులో 20 శాతం నిధులును ఆర్థిక సహాయంగా సత్యం అందించారు. అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నళిని రామచంద్రపురంతో పాటు,రాష్ట్రానికి,దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆశీస్సులు అందజేశారు.విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించడంతోపాటు, క్రీడలకు సమయం కేటాయించాలని తద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఒత్తిడిను దూరం చేయవచ్చని ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం అన్నారు.

## అత్యాచారం కేసులో వ్యక్తి అరెస్టు

**పెనుమంట్ర(పెనుగొండ ), పెన్ పవర్,మార్చి-11:** దివ్యాంగురాలు పై అత్యాచారం చేసిన సంఘటనలో వ్యక్తిని అరెస్టు చేసినట్లు పెనుగొండ పోలీసులు మంగళవారం తెలిపారు. వివరాలు ప్రకారం మండలంలోని ఇలపర్రు పంచాయతీ గుడిపాడు కు చెందిన దివ్యాంగురాలు (24) పై ఈ నెల 9వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇదే గ్రామానికి చెందిన సోదరుడు వరుసైన నేరేడుమిల్లి రాంబాబు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం గుర్తించిన దివ్యాంగురాలు తండ్రి యేసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనుగొండ ఎస్సై గంగాధర్ కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేశారు.

రేషన్ బియ్యం స్వాధీనం

6ఏ కేసు నమోదు :

మండలంలోని సిద్ధాంతంలో అత్యం సత్య శ్రీనివాస్ కు చెందిన మారుతీ కిరాణా షాప్ నందు తనిఖీలు చేయగా బిల్లులు లేని 50 కేజీల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై ఆర్ ఐ మంగళవారం గుర్తించారు. ఈయన ఫిర్యాదు మేరకు పెనుగొండ ఎస్సై గంగాధర్ రావు 6ఏ కేసు నమోదు చేశారు.

## వైసీపీ 'యువత పోరు'కార్యక్రమాన్ని యువత నమ్మరు- టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్



**గోకవరం పెన్ పవర్ మార్చి 11 :** వైసీపీ 12 వ తేదీన తలపెట్టిన యువత పోరు కార్యక్రమం పనికిమాలిన కార్యక్రమం అని ఈ కార్యక్రమాన్ని యువత విద్యార్థులు తల్లిదండ్రులు నమ్మరని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గునుపే భరత్ ఎద్దేవా చేశారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గునుపే భరత్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని ఇప్పుడు పని పాట లేకుండా ప్యాలెస్ లో కూర్చొని పోరుబాట కార్యక్రమాలకి పిలుపులు ఇస్తున్నాడని అయితే గతంలో వైసీపీ చేపట్టిన రైతు పోరుబాట విద్యుత్ పోరుబాట కార్యక్రమాలను ప్రజలు పట్టించుకోకపోవడంతో విఫలమయ్యాయని ఇప్పుడు యువత పోరు కార్యక్రమం కూడా ప్రజలు తిరస్కరిస్తారని భరత్ అన్నారు. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు ట్యూషన్ ఫీజు 2,832 కోట్లు, హాస్టల్ ఫీజులు 989 కోట్లు పీజీ విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్ 450 కోట్లు బకాయి పెట్టి వెళ్లిపోయాడని ఈ బకాయిలు 4271 కోట్లు విడతల వారీగా విద్యార్థులకు చెల్లిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని భరత్ అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం విద్యపై 9 నెలల కాలంలో 788 కోట్లు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. మేధావియైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు పెడుతుందని ప్రణాళిక బద్ధంగా డబల్ ఇంజన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టు రాజధాని అమరావతి తో పాటు అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తోందని భరత్ చెప్పారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతూ మళ్లీ అధికారంలోకి వచ్చేస్తానని కాకి లెక్కలు వేసుకుంటూ ప్యాలెస్ కు పరిమితమయ్యాడని జగన్ పై భరత్ విమర్శలు గుప్పించారు. వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు భరత్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మచ్చ మోహన్ జక్కల చిన్ని కొల్లాపూర్ చంటి ఆకాశపు కిరణ్ కుమార్, దాడి ఆమోస్ సిద్ధపత్తుల తేజ ఉన్నారు.

## "యువత పోరు" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**గోకవరం పెన్ పవర్ మార్చి 11:**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, దీనికి నిరసనగా ఈ నెల 12 న కాకినాడలో చేపట్టిన 'యువత పోరు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోకవరం మండలం వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కృష్ణునిపాలెంలోని మాజీ సొసైటీ అధ్యక్షులు దాసరి చినబాబు నివాసంలో యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ వైఫల్యం చెందిందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చి అన్ని రంగాల వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 12వ తేదీన కాకినాడలో జరగబోయే యువత పోరులో అందరూ భాగస్వాములై తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి చినబాబు,పాటి రాంబాబు,గుల్లా ఏడుకొండలు, సుంకర వీరబాబు,కర్రి సూరారెడ్డి,బిజ్జి రాజు, తుమ్మల శివాజీ, బొడ్డపాటి వీరచంద్రం, బాడిత బోయిన చిన్న, తుపాకుల నాగేశ్వరరావు, నందూరి బుజ్జి, మచ్చ మురళి, దంగేటి వెంకటరత్నం, గోలి చిన్ని, నిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కార అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం




**కాకినాడ పెన్‌పవర్ ప్రతినిధి,మార్చి11:** హైదరాబాద్ కేంద్రంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని గర్తించి వారి అర్హతను బట్టి వరల్డ్ రికార్డ్‌గా నమోదు చేసి వారిని ఉగాది సందర్భంగా అవార్డులతో సత్కరించడం జరుగుతోందని సీఈవో డాక్టర్ సత్యవోలు రాంబాబు అన్నారు. ఈమేరకు మంగళవారం కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఉగాది పురస్కారం-2025 అవార్డ్సుకు దరఖాస్తులు ఆహ్వానం జరుగుతుందని ఆయన వివరించారు. ఈనెల 29న కాకినాడ రాయల్ పార్క్ లో నిర్వహిస్తున్న ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు అందజేయాల్సిందిగా విశ్వగురు వరల్డ్ ఫౌండర్ సీఈవో తెలిపారు.గత 10 ఏళ్లుగా హైదరాబాద్ కేంద్రంగా ఈ సంస్థపనిచేస్తుందన్నారు. అవార్డు విభాగాలు ఇలా ఉంటాయని పేర్కొన్నారు.ఆర్ట్స్ అండ్ కల్చర్, కవులు, గాయకులు,కళాకారులు,జ్యోతిష్యం,బిజినెస్, వైద్యులు, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్, సామాజిక సేవ, ఎంటర్టైన్మెంట్,డిఫరెంట్ ప్రొఫెషనల్స్, మీడియా,హెల్త్, సైన్స్ ,అండ్ టెక్నాలజీ, డిఫెన్స్ ,క్యూరిటీ, జస్టిస్,లా అండ్ ఆర్డర్,ఫైనాన్స్,బ్యాంకింగ్,వివిధ విభాగాలలో అఛీవర్స్,స్పిరిట్యువల్ లాంటి తదితర విభాగాలలో మార్చి 16వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.అప్లికేషన్ కోసం 99599 71679, 7981394595,నంబర్స్ లో సంప్రదించవలసిందిగా తెలియజేసారు. ప్రెస్ క్లబ్ లో సత్యవోలు రాంబాబు ప్రముఖ నాసికా చిత్రకారులు లైవ్ లో నాసికాచిత్రాన్ని చిత్రించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికార ప్రతినిధి, అడ్వైజరి బోర్డు మెంబర్ సుందరపల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# యువతను నాశనం చేసి ఇప్పుడు నిరసనలా?

- జగన్ తీరుపై ఎమ్మెల్యే నెహ్రూ అసహనం




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11:** వైసీపీ సాగించిన అరాచక పాలనకు రాష్ట్రంలోని యువత చరమగీతం పాడి జగన్ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా పాత్ర లేకుండా చేశారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. జగన్ దుష్ట పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పనిచేసి ఎన్డిఏ కూటమి పార్టీల అభ్యర్థులకి అత్యధిక మెజార్టీలు ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ఈనెల 12వ తేదీన జగన్ చేపట్టబోయే ఫీజు పోరుపై నిరసన చేసే హక్కు లేదన్నారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎన్డీఏ ప్రభుత్వం చేయటం లేదని నిరసిస్తూ దానిపై జగన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12వ తేదీన చేపట్టబోయే నిరసనపై ఆయన అభ్యంతర వ్యక్తం చేశారు. సీఎంగా పాలించిన ఐదేళ్లలో అరాచక పాలన సాగించాలని ఫీజు రీయింబర్స్మెంట్లు ఆయా విద్యా సంస్థలకు 4270 కోట్లు అప్పు ఉంచారని దానిని తమ ఎన్డీఏ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత 700 కోట్ల రూపాయలు విడుదల చేసి విద్యార్థుల సంక్షేమానికి పెద్ద పేట వేసిందన్నారు. అలాగే 16వేలకు పైగా డీఎస్సీ పోస్టులను విడుదల చేసామని చెప్పారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమాన్ని మాత్రం కొనసాగిస్తామని చెప్పారు. జగన్ హయాంలో యువతకు ఏం చేశారో చెప్పాలని ధర్నా పిలుపునిస్తే గృహనిర్బంధాలు చేయడంతో పాటు జైల్లో పెట్టేవారన్నారు. ప్రతిపక్ష పాత్ర ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం సరికాదని గతంలో అసెంబ్లీలో బోడేపూడి వెంకటేశ్వరరావు, చంద్ర రాజేశ్వరరావు, పి జనార్ధన్ రెడ్డి వాళ్లు సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. దుష్ట పాలనకు సమాధి కట్టిన జగన్ మారకపోవడం అవివేకతనానికి నిదర్శనం అని చెప్పారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం 16లక్షల మందికి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తే 2019లోని వైసీపీ ప్రభుత్వంలో కేవలం 9 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్ ఇచ్చారని నెహ్రూ చెప్పారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువజన మోసం చేశారన్నారు. అన్ని సంక్షేమ పథకాలు టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో అమలు చేస్తామని నెహ్రూ చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎండీ జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వీర్రాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువసేన బ్లడ్ బ్యాంకు ను తనిఖీ చేసిన డిఎం హెచ్వో అధికారులు





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11 :**కాకినాడలో ఉన్న యువసేన బ్లడ్ బ్యాంక్ కి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జె.నరసింహ నాయక్.. జిల్లా లెప్రస్సీఎయిడ్స్ అండ్ టీబీ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. దీనిలో భాగంగా రిజిస్టర్లు అన్ని పరిశీలించి, ప్రజల నుంచి వసూలు చేస్తున్న చార్జీల వివరాలు ఆరా తీశారు. పేషెంట్ రిక్విజేషన్ ఫామ్ తీసుకుని ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పేషంట్ పేమెంట్ రిసిప్ట్ ఇష్యూ రిజిస్టర్స్ అన్ని సక్రమంగా ఉన్నాయని డీఎం అండ్ హెచ్ఓ తెలిపారు. బ్లడ్ బ్యాంకులో మెయింటైన్ చేస్తున్నటువంటి రిజిస్టర్ లన్నియు పరిశీలించడం జరిగింది, బ్లడ్ స్టాక్ రిజిస్టర్, డోనర్ రికార్డ్, క్యాంప్ రిజిస్టర్స్ ,క్రాస్ మ్యాచింగ్, డిస్కార్డ్ రిజిస్టర్, బ్లడ్ ఇష్యూ రిజిస్టర్,పేషెంట్ రిక్విజేషన్ ఫామ్, పేషెంట్ రిసీవ్డ్, మరియు ఫిజికల్ స్టాక్ క్రాస్, గవర్నమెంటు బ్లడ్ బ్యాంక్ ఇచ్చిన 30% బ్లడ్ మంత్లీ డోనర్స్ అండ్ మంత్లీ ఇష్యూ రిజిస్టర్ మరియు బ్లడ్ కలెక్షన్ రూమ్ క్రాస్ మ్యాచింగ్ రూమ్ కాంపోనెంట్ ప్రిపరేషన్ రూమ్ వైరల్ స్క్రీనింగ్ రూమ్ పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా డ్రైవర్లకు కళ్ళజోళ్ళు పంపిణీ.




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11 :** రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న లారీ డ్రైవర్లకు ఇటీవల నిర్వహించిన కంటి పరీక్షల్లో కళ్ళజోళ్ళు అవసరమైన వారికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ జరిగింది. రహదారి భద్రతా మాసోత్సవాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. రవాణా ఉప కమీషనర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో డిటీసీ శ్రీధర్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ వీటిని 60మందికి పంపిణీ చేశారు. కార్యక్రమానికి మోటారు వెహికల్ ఇనస్పెక్టర్ మురళీకృష్ణ అధ్యక్షత వహించగా డి.టి.సి. శ్రీధర్ ముఖ్యఅతిథిగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ విశిష్ట అతిథిగాను ఆర్.టి.ఓ. జి.వి.శివారెడ్డి, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, ఫౌండేషన్ నాయకులు కె.వి. సత్యనారాయణ,న్యూటన్ ఆనంద్,పిడక శేషు, చలపతి, శేషు, స్పోర్ట్స్ శ్రీను రవాణశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాల పంపిణీ మరింత ముమ్మరం చేయాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11 :**వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు బ్యాంకు రుణాల పంపిణీ మరింత ముమ్మరం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా బ్యాంకులు, జిల్లా అధికారులను కోరారు. మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో బ్యాంకులు,జిల్లా అధికారులతో డిస్ట్రిక్ట్ కన్సల్టేటీవ్ కమిటీ, డిస్ట్రిక్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశాలు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో 2024-25 సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక అమలులో భాగంగా వివిధ అంశాలలో సాధించిన ప్రగతి, లక్ష్య సాధన పూర్తి చేసేందుకు చివరి త్రైమాసంలో చేపట్టవలసిన కార్యచరణలను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా గత డిశంబరు 31వ తేదీతో ముగిసిన త్రైమాసాంతం నాటికి వివిధ రంగాలకు అందించిన రుణాల ప్రగతిని సమీక్షిస్తూ వ్యవసాయ రంగానికి 11,460 కోట్ల రుణాల కల్పన లక్ష్యానికి గాను 10,780 కోట్ల మేరకు రుణాలు కల్పించి 94.06 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు.సూక్ష్మ, చిన్న,మద్యతరహా పరిశ్రమల రంగానికి 4,183 కోట్లు రుణాలు జారీ లక్ష్యానికి గానూ 4,102 కోట్లు పంపిణీ చేసి 98.03 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. అలాగే ఇతర నాన్ ప్రయారిటీ రంగాలకు 4,184 కోట్లు రుణాల కల్పనకు గాను లక్ష్యాన్ని మించి 5,872 కోట్లు పంపిణీ చేసి 140.34 శాతం సాధించడం ముదావహన్నారు. జిల్లాలో ఈ యేడాది ఇప్పటి వరకూ 15,599 మంది కౌలురైతులకు వక్తిగతంగా 55.48 కోట్లు, 20,495 మంది కౌలు రైతులకు ఆర్ఎంజి, జిఎల్జి గ్రూపుల ద్వారా మరో 79.48 కోట్లు పంట రుణాలు మంజూరు చేసారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్వావలంబన పథకాల ద్వారా వివిధ సంక్షేమ కార్పోరేషన్ల ద్వారా 3,704 మంది లబ్ధిదారులకు 4,568 కోట్లు రుణాలు కల్పన లక్ష్యం నిర్ధేశించడం జరిగిందని, ఈ లక్ష్యాన్ని బ్యాంకులు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. అలాగే ఆయా సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా 57 జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు 50 శాతం బ్యాంకు రుణాలుగా 228 కోట్లు అందించాలన్నారు. డిఆర్డిఏ ద్వారా ఇప్పటి వరకూ 14,315 డ్వాక్రా గ్రూపులకు 1075 కోట్లు (62.14 శాతం), మెప్మా ద్వారా 4,312 డ్వాక్వా గ్రూపులకు 508 కోట్లు (240శాతం) బ్యాంకు రుణాల లింకేజి అందించడం జరిగిందన్నారు.పియం విశ్వకర్మ యోజన ద్వారా ఇప్పటి వరకూ 3,801 ధరఖాస్తులు ఆమోదం పొందగా, వీరికి ఆయా నైపుణ్యాలలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పియంఈజిపి పథకం ద్వారా 538 కోట్లు బ్యాంకు రుణంతో ఇప్పటు వరకూ 140 యూనిట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా గ్రౌండ్ అయ్యాయన్నారు. పియంఎఫ్ఎంఈ పథకం ద్వారా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపనకు 10 లక్షల వరకూ ష్యూరిటీ కోరకుండా రుణాలు అందిచాలని బ్యాంకర్లను కోరారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిట్రసీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, మండల స్థాయిలో జరిగే జెఎల్బిసి సమావేశాలకు సంబంధిత బ్యాంకుల మేనేజర్లు తప్పని సరిగా హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ కోరారు. సమావేశంలో పాల్గొన్న ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ విశ్వకర్మ యోజన ద్వారా పూలదండల వ్యాపారులకు రుణాలు కల్పించాలని బ్యాంకర్లను కోరారు. కమిటీ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ కాకి సాయి మనోహర్ టిడ్కో రుణాలు, మొండి ఎన్పిఏ రుణాల రికవరిలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది బ్యాంకర్లకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎల్.డి.యం. సిహెచ్.ఎస్.వి, ప్రసాద్, రిజర్వుబ్యాంకు ఎల్డిఓ పూర్ణిమ, నాబార్డు ఎజియం వై.సోమునాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు, వ్యవసాయ, అనుబంధ రంగ శాఖల అధికారులు, పరిశ్రమలు, సంక్షేమ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థిని సమాజం ఆధ్వర్యంలో 42 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ లు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11 :**కాకినాడ విద్యార్థిని సమాజం ఆధ్వర్యంలో స్థానిక శాలిపేట బాలికోనత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ చదువులో రాణిస్తున్న 42 మంది విద్యార్థినులకు 49,000/- స్కాలర్షిప్ ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సమాజ వ్యవస్థాపకులు లక్ష్మీ తులసి,రాణి మాట్లాడుతూ బాలికలలో విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ స్కాలర్షిప్లను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ ల ద్వారా కొంత సహాయకరంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని జే సుబ్బలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో విద్యలో ప్రతిభ కనుపరిచిన విద్యార్థినులకు ప్రోత్సాహకాన్ని అందించిన విద్యార్థిని సమాజం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని సమాజ సభ్యులు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ కార్డు ప్రయోజనాలు పొందాలి

మల్లాడి రాజేంద్ర



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 11 :** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న చేతి వృత్తులవారు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైలర్లు, ఇళ్ల వద్ద పనిచేసే మహిళలు, డెలివరీ బాయ్స్, గుర్తింపు లేని కార్మికులు అందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ -శ్రమ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని పథకం ప్రయోజనాలు పొందాలని కాకినాడ జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా. మల్లాడి రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఆ శాఖ అధికారులతో ఈ శ్రమ పథకం ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గొప్ప వరం లాంటిదని, గుర్తింపు లేని పనులకు నమోదు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇస్తుందని, ఇది దేశంలో ఎక్కడైనా చెల్లుతుందన్నారు. అంతే కాకుండా ఈ పథకంలో 2 లక్షలు ప్రమాద భీమా సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ శ్రమ కార్డు నమోదు విషయంలో సూచనల కోసం మల్లాడి ట్రస్ట్ ను సంప్రదించవచ్చని తెలిపారు. మన ప్రధాని మోదీ, రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ఆద్వర్యంలో కార్మికుల సంక్షేమానికి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని కార్మికులు, కర్షకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక కమిషనర్ ఎన్.బుల్లి రాణి, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్లు రావు, వంశీకృష్ణ, మూర్తి, అటెండర్లు శ్రీను, కుమార్, లత, తలుపులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంలో వ్యాయామ విద్య”ది కీలక పాత్ర.... శ్యాం కుమార్...







**అనపర్తి,పెన్ పవర్,మార్చి 11** :కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంలో వ్యాయామ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని జె ఎన్ టి యు కె అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ %డ% స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి. శ్యామ్ కుమార్ అన్నారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ లోని డిఆర్ కే రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో జరిగిన స్పోర్ట్స్ ప్రాజెక్టు మీట్ ను శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్యకు రాష్ట్ర ప్రభుత్వ%శీ% సైతం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వ్యాయామ విద్యకు సంబంధించి చాలా కీలకమైన ప్రకటన చేశారని ఆయన గుర్తు చేశారు. రాబోయే కాలంలో వ్యాయామ విద్యకు మంచి భవిష్యత్తు ఉందనే ఆశాభావాన్ని జి. శ్యామ్ కుమార్ వ్యక్తం చేశారు. ఆర్గనైజేషన్ %డ% అడ్మినిస్ట్రేషన్ ఎలా ఉండాలో ఇటువంటి ప్రాజెక్ట్ మీట్ ల ద్వారా తెలుసుకోవచ్చని ఆయన ఈ తెలియజేశారు. గొల్లలమామిడాడ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ%డ% కరస్పాండెంట్ డి ఆర్ కె రెడ్డి మాట్లాడుతూ తమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు భవిష్యత్తులో మంచి క్రీడాకారులను తయారు చేయాలని తద్వారా దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నదే తమ కళాశాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ సభ్యుల శివన్నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే “వ్యాయామ విద్యను సాధారణ విద్య”లో తప్పనిసరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డియల్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి,డీఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. త్రివేణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కోనాల తమ్మిరెడ్డి, గొల్లలమామిడాడ ఓల్డ్ ప్లేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి మండ రాజారెడ్డిలు, ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యులు పప్పు శ్రీనివాసరెడ్డిలతో పాటు ఎడ్యుకేషన్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు. ప్రాజెక్ట్ మీట్ సందర్భంగా వివిధ క్రీడాంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జే ఎన్ టి యు కె అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ %డ% స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి. శ్యామ్ కుమార్, గొల్లలమామిడాడ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, డి ఆర్ కె రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ%డ% కరస్పాండెంట్ డి ఆర్ కె రెడ్డి లు బహుమతులు అందజేశారు.



# జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ నిర్వహణ



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 11:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆద్వర్యంలో మంగళవారం అకడమిక్ ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ నియమించిన పి.హరిరామ్ ప్రసాద్, పి.ఆర్. ప్రభుత్వ కళాశాల కాకినాడ హిందీ ఆద్యాపకులు మరియు ఎ.పుష్పలత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తుని తెలుగు ఆద్యాపకులు అకడమిక్ అడ్వైసెర్స్ గా హాజరై ఆద్యాపకులందరికి మార్గనిర్దేశికత్వం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల ప్రత్యేకతలు బోధనకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అకడమిక్ అడ్వైసెర్స్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో హరిరామ్ ప్రసాద్ కళాశాల నాక్ అక్రిడేషన్ కొరకు సంసిద్ధం కావడానికి సలహాలను అంధించగా పుష్పలత నాక్ అక్రిడేషన్ లో పాటించవలసిన మెళకువలను తెలియచేశారు. కళాశాలలోని అన్ని డిపార్ట్ మెంట్లలో రికార్డులను పరిశీలించిన అకడమిక్ అడ్వైసెర్స్ సంతృప్తిని వెలిబుచ్చి మరింత మెరుగ్గా పనిచేయడానికి ఆద్యాపకులకు తగు సూచనలు సలహాలు అందించారు.

# బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో “పెన్నల” పూజ..



**అనపర్తి,పెన్ పవర్,మార్చి 11 :**జిల్లా లోని బిక్కవోలు గ్రామంలో వేంచేసియున్నా శ్రీ లక్ష్మీగణపతి స్వామి వారి ఆలయంలో పెన్నల పూజా కార్యక్రమం జరిగింది. ప్రస్తుత హైదరాబాద్ వాస్తవ్యులు ఆకెళ్ళ సత్య సూర్యనారాయణ మూర్తి భార్య పద్మావతి బహుకరణగా ఇచ్చిన పెన్నులతో ఈ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. సదరు పెన్నులను బిక్కవోలు మండలంలో గల 10వ తరగతి హైస్కూల్ విద్యార్థులకు పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనది. సదరు కార్యక్రమంలో లో పల్లి శ్రీనివాసరెడ్డి (వాసు ), పాలచర్ల వెంకట శివ ప్రసాద్ చౌదరి , గొర్రెల త్రిమూర్తులు, ఆకెళ్ళ భాస్కర్, గొల్లపల్లి చలపతి శర్మ అర్చక సిబ్బంది, ప్రసాద్, రవి, ఈశ్వరరావు రామకృష్ణ పాల్గొనియున్నారు.

# చదరంగం క్రీడాకారిణి కి ఆర్ధిక సహాయం..



**అనపర్తి,పెన్ పవర్,మార్చి 11** నిరుపేద చదరంగ క్రీడాకారిణి , ఆర్బిటర్ బోను లలిత నాగ వరహాలు కు స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ “ధాత్రి” సమకూర్చిన 28 వేల రూపాయల ఆర్థికసహాయ చెక్ ను అనపర్తి జెడ్పిటిసి సత్తి గీత వరలక్ష్మి వెంకటరెడ్డి చేతుల మీదుగా మంగళవారం పాలమూరులో అందజేశారు. ఈ సందర్భంగా దాత్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండపేట కు చెందిన నిరుపేద చదరంగ క్రీడాకారిణి బోను లలిత నాగవరహాలు పాల్గొన్న అనేక చదరంగ పోటీలలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో బహుమతులు సాధించారనాన్నారు. 2020 సంవత్సరంలో నేషనల్ ఉమెన్స్ చదరంగం పోటీలలో మూడవ బహుమతి సాధించారని, ఈమె చెస్ ఆర్బిటర్ గా కూడా పనిచేస్తున్నారని తెలిపారు. ఈమె ఆశయానికి ఆర్థిక పరిస్థితి ఆటంకంగా మారాయని ఈమె ఆశయాన్ని ప్రోత్సహించాలనే పరీక్ష కోచింగ్ మరియు ఫీజుల నిమిత్తం 28 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సబ్బెళ్ళ సురేష్ రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ధాత్రి తరపున ఏర్పాటు చేసామన్నారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ధాత్రి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చింతా ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మల్లిడి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లు కు ప్రత్యేక బృందాలు.

- ఈ నెలాఖరులోగా లక్ష్యం పూర్తి.
- కమిషనర్ టివి రంగారావు.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 11:**మండపేట పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్నులు వసూలు కోసం ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేసినట్లు పుర పాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.

మంగళవారం ఆయన వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 నాటికి పాత బకాయిలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను లు అన్నీ వసూలు చేస్తామన్నారు. వంద శాతం వసూళ్లు లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. మొండి బకాయిదారుల ఇళ్ళ వద్దకు నేరుగా వెళ్ళి పన్ను బాకీలను చెల్లించమని తెలియజేశారు. రెవిన్యూ ఆఫీసర్ జె.వి.యస్.శాస్త్రి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. సత్తిరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె. శ్రీ రమ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు డి. పవన్ కుమార్, బి.ఆంజనేయులు ఆర్.ఐలు అందే జె.ఎన్ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా స్వామి వారి కళ్యాణం.

## చైర్ పర్సన్ రాణి విశేష పూజలు.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 11:**మండపేట లో ప్రసిద్ధ చెందిన శ్రీ ఆగేస్తేశ్వర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. మండపేట రథం ఆలయం లో మంగళవారం జరిగిన అగస్తేశ్వర స్వామి వారి కల్యాణోత్సవంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు. విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు.

అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# జనసేన 12వ ఆవిర్భావ సభను విజయ వంతం చేద్దాం

నియోజక వర్గ ఇన్చార్జి బండారు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి సుభాష్ పిలుపు





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 11:**జనసేన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈనెల 14న పిఠాపురంలో జరిగే 12వ పార్టీ ఆవిర్భావ సభను కనీవిని ఎరుగని రీతిలో విజయ వంతం చేద్దామని కొత్తపేట నియోజక వర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆలమూరు మండలం లోని పినపళ్లలో గ్రామ సర్పంచ్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సంగీత సుభాష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీసంగీత లక్ష్మీకాంతం కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన నియోజక వర్గ స్థాయి ఆవిర్భావ సన్నాహక సభకు నియోజక వర్గ పరిశీలకులు, ఉమ్మడి జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి, నియోజక వర్గ ఇన్చార్జి బండారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నేతలు, అభిమానులు అందరూ ఆవిర్భావ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు తీసుకోవలసిన చర్యలు, సౌకర్యాల కల్పనపై ఇన్చార్జి బండారు, సర్పంచ్ సుభాష్ తదితరులు పార్టీ శ్రేణులతో సమీక్ష నిర్వహించారు. పుష్కర కాలం సుదీర్ఘ పోరాటం అనంతరం తొలిసారిగా రాష్ట్రంలో అధికార భాగస్వామిగా కూటమి ప్రభుత్వంలో ఉంటూ నిర్వహిస్తున్న ఈఆవిర్భావ సభకు ప్రత్యేకత ఉందన్నారు. ప్రతీ జన సైనికుడు రెట్టించిన ఉత్సాహంతో సహచర పార్టీ సానుభూతి పరులను సమన్వయం చేసుకుని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లను పార్టీ శ్రేణులందరూ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ సుభాష్ కు పార్టీ నేతలు, అభిమానులందరూ అభినందనలు తెలియజేశారు. పినపళ్ళ గ్రామ ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్, చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, గ్రామ కమిటీ అద్యక్షుడు నామాల సుబ్బారావు, ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి, సలాది జయప్రకాష్,తోట వెంకటేశ్వర్లు, సిరిగినీడి పట్టాభి, దేశబత్తుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మంచాల వితరణ.



**మండపేట. పెన్ పవర్. మార్చి 11 :**మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఇతర దాతల సహకారంతో ఏలేశ్వరం మండలం పెద సంకర్ల పూడి గ్రామంలో బెతెస్త ఆశ్రమంలో ఉన్న పిల్లలకు 20 మంచాలను,నిత్యావసర వస్తువులను వితరణ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి కె వి శ్రీనివాస రావు తెలిపారు. కరోనా తో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను చేరదీసి బేతేస్త ప్రార్థన మందిర నిర్వాహకులు పాస్టర్ కిషోర్ చేస్తున్న నిస్వార్థమైన సేవలకు స్పందించి కళాశాల రికార్డు అసిస్టెంట్ వారా వెంకట రావు కుటుంబ సభ్యులు 4 నెలలకు సరిపడా కిరాణా సామాగ్రి , విద్యార్ధులకు పరీక్ష సామాగ్రి తదితర వస్తువులను అందించారని తెలిపారు. కళాశాల విస్తృత సేవలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్ కుమార్, గోపాల కృష్ణ మధు కుమార్ అభినయ్, రామకృష్ణ నరేష్ అనపర్తి గ్రామ సర్పంచ్ వారా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 11:**జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అభిమానులు కార్యకర్తలు రానున్నారని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో 14వ తేదీన జనసేన ఆవిర్భావ దినోత్సవ మహాసభకు నియోజకవర్గం నుండి 300 కార్లు, 25 బస్సులు లలో నాయకులు కార్యకర్తలు తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. పోలవరం, చింతలపూడి, గోపాలపురం నియోజకవర్గాల నుండి సుమారు పదివేల మంది మహాసభకు వెళ్లనున్నట్లు అని తెలిపారు. ఆవిర్భావ సభలో జనసేన పార్టీ విధివిధానాలను నాయకులకు కార్యకర్తలకు అధినేత పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కనుక ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈయనతోపాటు జీలుగుమిల్లి, కుకునూరు మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎం యుగంధర్ నాయకులు వెంకటేశ్వరరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకు పెద్ద పీట

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** సస్పెన్స్ వీడిపోయింది. దాదాపు నెల రోజులుగా టీడీపీ నుండి ఎవరు ఎమ్మెల్సీలు అవుతారంటూ జరుగుతున్న చర్చకు తెరపడింది . కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, భీటీ నాయుడు పేర్లను టీడీపీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి అభ్యర్థులు గా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. మొత్తం ఐదు సీట్లు ఖాళీ అవగా మూడు టిడిపి, ఒకటి జనసేన, మరొకటి బిజెపి తీసుకున్నాయి. జనసేన తరఫున ఇప్పటికే కొణిదెల నాగబాబు నామినేషన్ వేశారు. టిడిపి నుంచి చాలామంది ఆశావహులు పోటీపడినా చంద్రబాబు మాత్రం పై ముగ్గురికే ఎమ్మెల్సి లుగా స్థానం కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె గా 2017లో టిడిపిలో చేరిన కావలి గ్రీష్మ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా, రాజాం నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. 2022లో ఒంగోలులో జరిగిన మహానాడు వేదికపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ గ్రీష్మ ఇచ్చిన స్పీచ్ టిడిపి క్యాడర్లో జోష్ నింపింది. అలాగే పార్టీ అధిష్టానం దృష్టిలో ఫైర్ బ్రాండ్ గా ఒక గుర్తింపుని తీసుకొచ్చింది. "మిస్టర్ సీయం " అంటూ జగన్ పై ఆమె విరుచుకుపడిన తీరు ఆమెను ఒక లీడర్ గా చాలామంది దృష్టిలో పడేలా పడేలా చేసింది. పార్టీ అధికారంలోకి రాగానే ఆమెకు కీలక పదవి గ్యారెంటీ అని అందరూ భావించారు. ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కి తోడు మహిళా, దళిత అనే అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని గ్రీష్మ కు కేటాయించారు. బెందుల తిరుమల నాయుడు అలియాస్ బీటీ నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాకు జుమల దిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు. 1994లో టిడిపిలో చేరిన బీటీ నాయుడు 1996 నుండి మూడు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కడప అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిగా పనిచేసిన నాయుడు 2009, 2014 ఎన్నికల్లో కర్నూలు నుండి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. అయినా పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు 2019లో టిడిపి నుండి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మరోసారి దాన్ని కంటిన్యూ చేస్తూ శాసనమండలికి ఎంపిక చేశారు తొలిసారిగా ఛాన్స్ దక్కించుకున్నారు గ్రీష్మ. ఆమె తల్లి ప్రతిభాభారతి సీనియర్ నేత. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీ శాసనసభ మహిళా స్పీకర్ గా గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె 2004, 2009, 2014లో ఓడిపోతూ వచ్చారు. అందుకే చంద్రబాబు 2019, 2024 ఎన్నికల్లో ప్రతిభా భారతికి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే తన బదులు కుమార్తె గ్రీష్మకు అవకాశం కల్పించాలని ఆమె చాలాసార్లు కోరారు. ఇప్పుడు ఎమ్మెల్సీ రూపంలో అవకాశం కల్పించారు చంద్రబాబు. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతలపై విరుచుకుపడేది. ఆ సమయంలోనే టిడిపి మహానాడు తో పార్టీ శ్రేణులు యాక్టివ్ అయ్యాయి. ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు టిడిపి పరిస్థితిని మార్చింది. మహానాడు వేదికగా కావలి గ్రీష్మ ప్రసంగం ఆకట్టుకుంది. ఏకంగా ఆమె తొడగొట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సవాల్ చేశారు. మండలి లో అటువంటి ఫైర్ బ్రాండ్ మహిళా నేత ఉండాలని చంద్రబాబు భావించారు. అందుకే ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది..ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇసుకపల్లె గ్రామానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ యాదవ్ కు బీసీ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆక్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం రవి చంద్రకు ఉంది. 2015లో తొలిసారి ఎమ్మెల్సీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి,నారాయణ లాంటివారు ఉన్నా పార్టీ వ్యవహారాలు రవిచంద్రకే అప్పగించేవారు. ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలో చేరాక మాత్రం వారిరువురి మధ్య అంతగా పొసగడం లేదన్న వార్తలు ఉన్నాయి. అయితే అటు చంద్రబాబు ఇటు లోకేష్ ఇద్దరికీ సన్నిహితుడు కావడం 1999 నుండి పార్టీని అంటి పెట్టుకుని ఉండడం బీద రవిచంద్ర కు కలిసి వచ్చింది. దానితో చంద్రబాబు పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర ను ఎంపిక చేశారు. ఈసారి మూడు స్థానాలను వెనుకబడిన బలహీన వర్గాలకే కేటాయించాలని చంద్రబాబు భావించడంతో దళిత బిసి వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మూడో సంతానం, ఆవు దూడ ఆర్థిక సాయం

# విజయనగరం ఎంపీ సంచలన నిర్ణయ్

**విజయనగరం, మార్చి 11, పెన్ పవర్::** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన నిర్ణయం తీసుకు న్నారు. ఇటీవల జనాభా పెరుగుదల కోసం అందరూ ప్రయత్నించాలని, ఎక్కువమంది పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎంపి కలిశెట్టి ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకు అడుగులు వేశారు. మూడవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళలకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. తన విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎవరైనా మూడో బిడ్డకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు కల్పిస్తానని ప్రకటించారు. మూడో బిడ్డ.. ఆడపిల్ల అయితే 50వేలు ఇస్తానని, మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తానని ప్రకటించారు.తనకు ప్రతినెల 3 లక్షల వరకు జీతభత్యాలు వస్తాయని ఆ మొత్తం నగదు ఈ తరహా ప్రోత్సాకానికే ఇస్తానని తెలియజేశారు. ఇది కేవలం తాను ఎంపీ పదవి ఉన్నంత వరకే కాదని శాశ్వతంగా కొనసాగిస్తానని అన్నారు. ఎంపీ కలిశెట్టి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా వాసులు. తన తల్లి నేర్పిన సంస్కారంతో ప్రజలకు సేవ చేస్తున్నానని, తనకు ఆరుగురు అక్కచెల్లెళ్లు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు. తన కుటుంబంలో ఇంత మంది మహిళలు ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, వారు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాల వల్లే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు.తొలిసారి ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడు అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారు. ఢిల్లీలో తన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్ వరకు సైకిల్‌పై ప్రయాణం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. డిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యము తగ్గించాలంటే అందరూ సైకిళ్లు లేదా కాలుష్యం విడుదల కాని విధానాలను వినియోగించాలని కోరారు. అంతే కాకుండా తెలుగు భాష పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల ప్రయాగరాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో తెలుగు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరి తెలుగువారి సౌకర్యాల కోసం కృషి చేశారు. ఇప్పటివరకు డిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాలకు ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా అన్ని సమావేశాలకు హాజరై పూర్తిస్థాయి హాజరు కనబరిచిన ఎంపీగా రికార్డ్ సృష్టించారు. ఇలా అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

# ఇక కొడాలి నాని వంతు..



**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కటే చర్చ. అదే కొడాలి నాని అరెస్ట్ ఎప్పుడు. అటు టీడీపీ క్యాడర్‌లో..ఇటు ప్రజల్లో ఇదే హాట్ టాపిక్‌గా కొనసాగుతూ వచ్చింది. ఇదే రోలో వల్లభనేని వంశీ పేరు కూడా వినిపించేది. కట్ చేస్తే 15 రోజుల కిందే ఆయన అరెస్ట్ అయ్యారు. విజయవాడ సబ్ జైలులో ఉన్నారు.పది రోజుల క్రితం పోసాని కృష్ణమురళిని కూడా హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు ఏపీ పోలీసులు. ఆ తర్వాత పలు కేసుల విషయంలో ఆయనను వరుస పెట్టి విచారణ చేస్తున్నారు. ఇక ఇప్పుడు కొడాలి నాని వంతు వచ్చిందంటున్నారు టీడీపీ క్యాడర్. కానీ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ సోషల్ మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడారని గుర్తు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండటం..పలువురి నేతలను అరెస్ట్ చేయడంతో ఎందుకొచ్చిన తంటా అని నోరు మెదపడం లేదు నేతలు. అయితే ఇప్పుడు సైలెంట్‌గా ఉంటున్నప్పటికీ..వైసీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారిని అసలు వదిలిపెట్టొదని టీడీపీ క్యాడర్ అధిష్టానం మీద ప్రెజర్ పెడుతోంది. దీంతో అన్ని వివరాలు రెడ్ బుక్‌లో ఉన్నాయి. దాని ప్రకారం అంతా జరిగిపోతుందని చెబుతున్నారట టీడీపీ పెద్దలు.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జైలులో ఉన్నారు. ఆయన మీద బలమైన సెక్షన్లతో కేసులు పెట్టారు. బెయిల్ రావడానికి చాలా సమయం పడుతుంది. ఇక పోసాని కృష్ణమురళి విషయంలోనూ ఇలాగే ఉంది. ఆయనను ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారు. కేసులు కూడా లెక్కకు మిక్కిలి ఉన్నాయి. ఇక ఈ ఇద్దరి తర్వాత ఎవరూ అంటే వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మరో నేత పేరు కీలకంగా వినిపిస్తోంది. టీడీపీ కార్యకర్తల వేళ్లన్నీ మాజీ మంత్రి కొడాలి నాని వైపే చూపిస్తున్నాయి.అసలు ఆయన ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియడం లేదంటున్నారు. కొడాలి నాని ఈ మధ్య వంశీని అరెస్టు చేసినప్పుడు జగన్ ములాఖత్‌కు వెళ్తే ఆయనతో పాటు కనిపించారు. ఇప్పుడు ఆయన మీద కూడా కేసులు పెట్టడానికి సిద్ధం అవుతోందని అంటున్నారు. నాని కూడా ఒకటి కాకపోతే ఎన్ని కేసులైనా పెట్టుకోనివ్వండి అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.అయితే బయటికి గంభీరంగా ఉన్నప్పటికీ..కొడాలి నానిని కూడా అరెస్ట్ భయం వెంటాడుతోందట. నెక్ట్స్ అరెస్ట్ తనదేనని ఆయన మానసికంగా సిద్ధమై ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఏదైతే గద్దైందని ఆయన వాయిస్‌లో బేస్ పెంచారని అంటున్నారు.కొడాలి నానిని రెండు రకాలు రౌండప్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. అవినీతి కేసులతో పాటు చంద్రబాబు, అనుచిత వ్యాఖ్యలు చేశారన్న దాని మీదనే కేసులు పెడతారన్న టాక్ వినిపిస్తోంది. పోసాని కేసుల మాదిరిగానే అని అంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా తిట్టారని విశాఖ త్రీ టౌన్ పీఎస్‌లో కొడాలి నాని మీద ఇప్పటికే కేసు నమోదు అయింది.ఆ కేసు లింకుతో ఒక దాని తర్వాత ఒకటి అన్నట్లుగా పీటీ వారెంట్లు ఇస్తూ పోతే నాని కూడా ఇబ్బందులు ఫేస్ చేయకతప్పదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ మీద హాట్ కామెంట్స్ చేశారు కొడాలి నాని. దాంతో కొడాలి మీద చర్యలకు టీడీపీ క్యాడర్ పట్టుబడుతుందట. అయితే సమయం చూసి నానిని కూడా అరెస్ట్ చేస్తారన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..

# ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది

**అమరావతి: పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. 2014-2019 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు మరియు నిధుల వినియోగం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. 2014-2019లో నిర్మించిన అంగన్వాడీ భవనాలు మొత్తం 12,496 అంగన్వాడీ భవనాలు నిర్మించబడ్డాయి.వీటిలో 6,161 భవనాలు పూర్తయ్యాయి, ఇంకా కొన్ని భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. 3,154 భవనాలకు పునరుద్ధరణ, మరమ్మతుల నిధులు కేటాయించబడ్డాయి.వీటికి రూ. 111 కోట్లు ఖర్చు చేయబడింది.అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి.ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి, బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# జనసేన ఆవిర్భావ పభకు మెగా, అల్లు ఫ్యామిలీ



**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్:** జనసేన పార్టీ ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు పూర్తి చేసుకొని 11వ ఏటలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా, ఈ నెల మార్చి 14న పిఠాపురం లో కనివిని ఎరుగని రేంజ్ లో గ్రాండ్ గా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరగబోతుంది. ఇందుకు సంబంరందించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. జనసేన పార్టీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రతీ జిల్లాకు వెళ్లి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఆవిర్భావ దినోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నారు. ఇది వరకు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేరు, ఈసారి జరగబోతున్న వేడుకలు వేడుకలు వేరు. ఇంతకు ముందు పవన్ కళ్యాణ్ కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా మాత్రమే ఆవిర్భావ దినోత్సవ సభలు నిర్వహించేవాడు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ కి ఉప ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించబోతున్నాడు. తనని 70 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతగా పిఠాపురం లోనే ఈ వేడుకలను జరపబోతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ఈ సభకు దాదాపుగా ఆరు లక్షల మంది జనాలు హాజరు అవుతారని టాక్. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు హాజరు అయ్యే అవకాశాలు ఉండడం తో ఏర్పాట్లు కూడా వచ్చే వాళ్లకు ఎలాంటి అసౌకర్యం గా ఉండకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మార్చ్ 14వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానుంది. ఇదంతా పక్కన పెడితే ఒక భారీ విజయం తర్వాత జరుపుకుంటున్న పండుగ కావడంతో, ఈ వేడుకకు మెగా ఫ్యామిలీ మొత్తం హాజరు కాబోతుందా అనే సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియా లో వ్యక్తం అవుతున్నాయి. చిరంజీవి నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ వంటి వారితో పాటు అల్లు అర్జున్, అల్లు అరవింద్ వంటి వారు కూడా పాల్గొనబోతున్నారని టాక్.ఒకవేళ అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఈ వేడుకల్లో పాల్గొంటే అభిమానుల ఆనందానికి హద్దులే ఉండవు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా కాలం నుండి మీడియా లో మెగా, అల్లు కుటుంబం మధ్య వివాదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. మా మధ్య ఎలాంటి విబేధాలు లేవు, మేమంతా ఒక్కటే అనే చాటి చెప్పేందుకే అల్లు ఫ్యామిలీ ఈ ఈవెంట్ కి హాజరు కాబోతున్నట్టు సమాచారం. అంతే కాదు అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడైన బన్నీ వాసు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోషల్ మీడియా మ్యానేజర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే ఆయన పాలకొల్లు కి సంబంధించిన అనేక మందిని జనసేన పార్టీ లో నాదెండ్ల మనోహర్ సమక్షం లో చేర్పించాడు.

# బీజేపీ టార్గెట్ ఫిక్స్ చేసుకుందా

**రాజమండ్రి, మార్చి 11, పెన్ పవర్:** బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కి ఎమ్మెల్సి సీటు దక్కింది. ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు టిడిపి, ఒకటి జనసేన తీసుకోగా పట్టుబట్టి మరి బిజెపి మరొకటి తీసుకుంది. ఇంతవరకు బానే ఉంది కానీ ఆ ఒక్క సీటు ని బిజెపి హోమ్ వీర్రాజు కు కట్ట బెట్టడం పై టిడిపి శ్రేణుల నుండి విమర్శలు ఎక్కువవుతున్నాయి. సోము వీర్రాజు బిజెపికి అత్యంత నమ్మకమైన వ్యక్తి. పార్టీకి పూర్తిగా అంకితమైపోయిన నాయకుడు. అంతవరకు ఓకే కానీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సానుభూతిపరుడుగా టిడిపి శ్రేణులు భావిస్తుంటాయి. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు పై ఆయన చేసిన విమర్శలే కారణం. బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఆయన ఉన్న సమయంలో టిడిపి అంటే మండిపడుతుండేవారు. ఆయన అధికంగా చేసిన విమర్శలు తెలుగుదేశం పైనే. దానితో ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు ఎలా కేటాయిస్తారు అంటూ క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు నుండి అసహనం వ్యక్తం అవుతోంది. నిజానికి ఈ సీటును బిజెపికి చెందిన ఉత్తరాంధ్ర నాయకుడు మాధవ్ కి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ సడన్ గా సోము వీర్రాజు పేరు ఖరారైంది. ప్రస్తుతానికి శాసనమండలిలో వైసిపిదే బలం. అక్కడ తమ వాయిస్ బలంగా వినిపించడానికి కూటమి నాయకులు వైసిపి పాలన లో జరిగిన తప్పులను ఎండగట్టే నాయకులకే ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతోంది. టిడిపి నుంచి గ్రీష్మ, జనసేన నుండి నాగబాబు ఆకోవకు చెందినవారే. బిజెపి నుండి మాత్రం గతంలో టిడిపి పై విమర్శలు చేసిన సోమ వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే ఆ స్థాయిలో వైసీపీపై విరుచుకుపడతారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సోము వీర్రాజు మెగా ఫ్యామిలీకి సన్నిహితుడు. ఆయన గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన వెంటనే హైదరాబాద్ వెళ్లి మరీ మెగా ఫ్యామిలీని కలిసి వచ్చారు. ప్రస్తుతం సోము వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు దక్కడం వెనక జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ పని చేసింది అంటున్నారు. ఏపీలో ఎలాగైనా బలపడే ప్రయత్నాలు చేస్తున్న బిజెపి తగ్గట్టుగానే వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగానే తమకు అత్యంత నమ్మకంగా ఉండే సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సేటు కేటాయించేలా చేసింది. ప్రస్తుతం ఏపీలో ఉన్న బిజెపి నాయకుల్లో అంతో ఇంతో మాస్ ఇమేజ్ ఉన్నది సోము వీర్రాజు కు మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపినట్టు ఉంటుందని మరింతమంది బిజెపి వైపు తిరిగే ఛాన్స్ ఉంటుందనేది వారి ఆలోచన. మాధవ్ తో పోలిస్తే సోము వీర్రాజు కాస్త దూకుడుగా ఉండే వ్యక్తి. ఇది పార్టీని మాస్ లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. 2027లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో మాధవ్ కి సీటు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు దగ్గరలో ఉత్తరాంధ్ర ప్రజల కు కూడా న్యాయం చేశామనే మెసేజ్ పంపే ఆలోచన బిజెపి హై కమాండ్ చేస్తోంది. అయితే కూటమిలో చేరింది అన్న ఒకే ఒక కారణంతో రాష్ట్రంలో ఖాళీ అయ్యే ప్రతి పదవి లోనూ బిజెపి వాటాకు రావడం పై అసహనం వ్యక్తం చేస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఇప్పటికే ఒక రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కోసం తీసుకు పోయారు. విజయసాయి రెడ్డి ఖాళీ చేసిన స్థానాన్ని కూడా బిజెపి అడుగుతోంది. అది కాకుండా ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకటి బీజేపీ పట్టుకుపోవడం అది కూడా చంద్రబాబుపై గతంలో విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు కు కేటాయించడం పై టీడీపీ శ్రేణులకు మింగుడు పడడం లేదు.

## వాసం శెట్టికి ఏమైంది

**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్::** పార్టీలో చేరిన కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఎన్నికల్లో గెలిచారు. ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి పదవిని దక్కించుకున్న అదృష్టవంతునిగా ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేరు మార్మోగిపోయింది.. అయితే ఎంత తక్కువ వ్యవధిలో ఓ మంత్రి స్థాయి వరకు ఎదిగారో.. అంతే తక్కువ సమయంలో ఆయన పనితీరుపై విమర్శలు ఎదుర్కొన్నారు. పార్టీ అంతర్గత మీటింగ్‌లో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేసిన ఆడియో బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది.ఆ తరువాత అసెంబ్లీకి ఆలస్యంగా వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వ్యాఖ్యానించడం.. ఇలా వరుసగా ఎదురైన చేదు అనుభవాలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఒకింత ఇబ్బందికి గురిచేశాయి. అయితే రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పుడు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం చర్యల ద్వారా వాసంశెట్టి సుభాష్ ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం నియోజకవర్గంలో అంతా తానై వ్యవహరిస్తున్నారని.. మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని సైతం పక్కన పెడుతున్నారని క్యాడర్ లో వినిపిస్తోంది.రామచంద్రపురంలో ఒకప్పటి టీడీపీ క్యాడర్ అంతా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధానంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం చర్యలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో సుభాష్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని పనిగట్టుకుని పక్కన పెట్టి ఎందులోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నది మరో ఆరోపణ. ఇదిలా ఉంటే పార్టీ కార్యకర్తల నుంచి అధికారుల వరకు అంతా మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేరునే జపం చేయడం.. ప్రతీ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన పేరు పనిగట్టుకుని చెప్పించుకోవడం ఇక్కడ అసలు ఎమ్మెల్యే సుభాష్‌నా లేక ఆయన తండ్రి సత్యంనా అన్నంతగా సామాన్య ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రి సుభాష్ నియోజకవర్గంలో లేకపోయినా అన్నీ తానై మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కానిచ్చేయడం, దానికి అధికారులు సైతం హాజరు అవ్వడం, ఆపై పబ్లిక్ రిలేషన్స్‌శాఖ అధికారులు సైతం ఆయన పేరుమీదే ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం కనిపిస్తోందని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు... మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఎలాంటి రాజకీయ పదవిలో లేరు. మంత్రికి తండ్రి కావడంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అదే పేరుతోనే నియోజకవర్గంలో అంతా చక్రం తిప్పుతున్నారని, వాసంశెట్టి సుభాష్ విజయం కోసం పనిచేసిన వారిని సైతం పట్టించుకోవడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ కంటే ఆయన తండ్రి సత్యం పేరే ప్రముఖంగా వినిపించింది. స్థానికంగా ఏమైనా ప్రకటనలు వచ్చినా వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ పేరుతోనే వెలువడుతున్నాయి. చాలా కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ కంటే ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరు ఎక్కువగా వినిపిస్తోందని చెబుతున్నారు. అన్నీ తానై తండ్రి నడిపిస్తున్నా.. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏం చేస్తున్నారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని తెలుస్తోంది.

# టైటిల్ గెలిపించినా నన్ను ఎవరూ పట్టించుకోలేదు: శ్రేయాస్ అయ్యర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ వేదికగా 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత శ్రేయాస్ అయ్యర్ కు బ్యాడ్ టైం స్టార్ట్ అయింది. బీసీసీఐ చెప్పిన మాట వినకుండా దేశవాళీ క్రికెట్ లో ఆడకుండా సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయాడు. టెస్టుల్లో పేలవ ఫామ్ తో మూడు ఫార్మాట్ లలో భారత జట్టులో చోటు సంపాదించలేకపోయాడు. అయితే ఐపీఎల్ తో అయ్యర్ కెరీర్ బౌన్స్ బ్యాక్ అయింది. ఐపీఎల్ టైటిల్ గెలిపించిన తర్వాత దేశవాళీ క్రికెట్ లో అదరగొట్టాడు.

రంజీ ట్రోఫీ, ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా రాణించి భారత జట్టులో చోటు సంపాదించాడు. ఇటీవలే ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తం 248 పరుగులు చేసిన అయ్యర్ అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి విజయానందంలో ఉన్న అయ్యర్ ఐపీఎల్ లో తనకు గుర్తిపు లభించలేదని ఎమోషనల్ కామెంట్స్ చేశాడు. "ఐపీఎల్ గెలవడం ప్రధాన లక్ష్యం. అదృష్టవశాత్తూ నేను గెలిచాను. ఐపీఎల్ గెలిచిన తర్వాత నేను కోరుకున్న గుర్తింపు పొందలేదని నేను వ్యక్తిగతంగా భావించాను. ఎవరూ గుర్తించకపోయినా మీరు సరైన పనులు చేస్తూ ముందుకు సాగాలి. అది చాలా ముఖ్యం. నేను అదే చేశాను". అని అయ్యర్ అన్నాడు. అయ్యర్ కెప్టెన్సీలో కోల్ కతా నైట్ రైడర్స్ 2024 ఐపీఎల్ టైటిల్ ను గెలిచింది. ఏ సమయంలో క్రెడిట్ అంతా హెడ్ కోచ్ గంభీర్ కు దక్కగా శ్రేయాస్ అయ్యర్ కు పెద్దగా గుర్తింపు రాలేదు. 2025 ఐపీఎల్ సీజన్ లో అయ్యర్ ను కేకేఆర్ జట్టు రిటైన్ చేసుకోకుండా బిగ్ షాక్ ఇచ్చింది.

ఈ సందర్భంగా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ గురించి కూడా మాట్లాడాడు. కొన్ని సార్లు నేను చేసిన ప్రయత్నాలకు సరైన గుర్తింపు లభించకపోయినా నేను చాలా సంతృప్తికరంగా ఉంటాను. ఇక్కడ వికెట్లు బ్యాటింగ్ చేయడానికి అంతగా అనుకూలంగా ఉండవు. బౌలర్లు సరైన లెంగ్త్ లో బౌలింగ్ చేస్తున్నప్పుడు సింగిల్స్ తీయడం చాలా కష్టం. రెండు సిక్సర్లు కొడితే మ్యాచ్ మనవైపుకు మళ్లుతుందని ఆశించాను. అదృష్టవశాతూ కీలక సమయాల్లో నేను సిక్సర్లు కొట్టగలిగాను".అని అయ్యర్ అన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్‌ను జట్టులో 'సైలెంట్ హీరో' అని ప్రశంసించాడు. ఐపీఎల్ వేలంలో రెండో అత్యధిక ధర పలికిన టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సీజన్‌లో కెప్టెన్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ట్రోఫీ అందించిన అయ్యర్‌ను ఈ సీజన్ వేలంలో పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. 2015లో ఐపీఎల్‌లో అడుగు పెట్టిన శ్రేయస్ తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఉన్నాడు. 2018 సీజన్ మధ్యలో ఆ టీమ్ కెప్టెన్సీ చేపట్టాడు. వరుసగా మూడు సీజన్లు ఆ టీమ్‌ను ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత కేకేఆర్ జట్టులో చేరాడు.

# ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య స్పెషల్ పింక్ బాల్ టెస్ట్.. ఎప్పుడు, ఎందుకంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్ మధ్య జరిగే యాషెస్ మ్యాచ్ లకు ఎంత స్పెషల్ క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ రెండు జట్ల మధ్య జరిగే 5 టెస్టు మ్యాచ్ ల సిరీస్ కు వరల్డ్ కప్ కు మించిన ఫాలోయింగ్ ఉంటుంది. టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగే సమరాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. ఈ రెండు జట్లు మరో చారిత్రాత్మక మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాయి. 150 ఏళ్ల టెస్ట్ క్రికెట్‌ను పురస్కరించుకుని 2027లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మ్యాచ్ ఆడనున్నాయి.

1877 లో మొదలైన టెస్ట్ క్రికెట్ 2027 కు 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఈ స్పెషల్ మ్యాచ్ కు ఐకానిక్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ ఆతిధ్యమిస్తుంది. మార్చి 1877లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య మొదటిసారి టెస్ట్ మ్యాచ్ జరిగింది. ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. 1977 లో టెస్ట్ క్రికెట్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య స్పెషల్ మ్యాచ్ జరగ్గా.. 45 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందింది.ఈ చారిత్రాత్మక మ్యాచ్.. డే-నైట్ టెస్ట్ మ్యాచ్ గా క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మార్చి 11-15 తేదీలలో ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. 2026 డిసెంబర్, జనవరి లో ఆస్ట్రేలియా గడ్డపై న్యూజిలాండ్ తో నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత 2027 ఫిబ్రవరి, మార్చి నెలలో భారత్ లో టెస్ట్ పర్యటన ఉంటుంది. ఐపీఎల్ తర్వాత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్ జరుగుతుంది. 2027 చివర్లో వన్డే వరల్డ్ కప్ జరగనుంది.

# ప్రపంచం మొత్తం జట్టుగా వచ్చినా ఇండియాను ఓడించలేదు: పాక్ మాజీ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్ కారణంగా భారత జట్టు అన్ని మ్యాచ్ లను దుబాయ్ లోనే ఆడాల్సి వచ్చింది. మరోవైపు మిగిలిన జట్లు మాత్రం పాకిస్థాన్ నుంచి దుబాయ్ కు తిరగాల్సి వచ్చింది. దుబాయ్ పరిస్థితులకు త్వరగా అలవాటు పడిన టీమిండియా టోర్నీలో ఒక్క ఓటమి లేకుండా టైటిల్ గెలిచింది. వరుస విజయాలు సాధిస్తూ మ్యాచ్ లన్నీ ఏకపక్షంగా మార్చేశాయి. సమిష్టిగా ఆడుతూ ప్రతి ఒక్కరూ భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. జట్టులో ప్రతి ఒక్కరు కూడా టాప్ ఫామ్ లో ఉన్నారు. ప్రస్తుతం టీమిండియాను ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. భారత జట్టు ప్రస్తుతం ఉన్న ఫామ్ గురించి పాకిస్థాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది ప్రశంసల వర్షం కురిపించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినందుకు జట్టుకు శుభాకాంక్షలు తెలిపాడు. అఫ్రిది భారత క్రికెట్ జట్టుకు ఇచ్చిన ఒక ప్రశంస సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారుతుంది. సమా టీవీలో మాట్లాడుతూ.. "ఈ టోర్నీ గెలవడానికి భారత జట్టు అర్హులు. వారు తమ అన్ని మ్యాచ్‌లను ఒకే చోట ఆడారు. వేదికను మార్చలేదు కాబట్టి వారికి పరిస్థితులు తెలుసని నేను అంగీకరిస్తున్నాను. టీమ్ సెలక్షన్ అద్భుతంగా ఉంది. నేను దుబాయ్ లో చాలా మ్యాచ్ లను ఆడాను. ఇక్కడ మేము మ్యాచ్ లు ఆడేటప్పుడు స్పిన్నర్లను ఎటాకింగ్ చేసేవాళ్ళం.దుబాయ్ లో స్పిన్నర్ల కీలక పాత్ర పోషిస్తారు. జట్టు ఎంపిక చాలా బాగుంది. ఒకసారి భారత జట్టును చూసినట్లయితే ఓపెనర్ల నుండి మిడిల్ ఆర్డర్ వరకు అద్భుతంగా ఉంది. ఆల్ రౌండర్లు, గొప్ప స్పిన్నర్లు, ఫాస్ట్ బౌలర్ల ఇలా ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. దుబాయ్ లో ఇండియాపై ప్రపంచ క్రికెట్ మొత్తం ఒక జట్టుగా ఏర్పడినా విజయం సాధించలేదు. టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ముందుకు సాగిన ఏకైక జట్టు భారత్. అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోయినా.. ఈ ఫార్మాట్‌లో ఫామ్‌లో ఉన్న మహ్మద్ సిరాజ్‌ను ఎంపిక చేయకపోయినా.. నలుగురు స్పిన్నర్లకు మద్దతు ఇచ్చిన కూడా భారత్ టైటిల్ గెలిచింది". అని అఫ్రిది అన్నాడు.



దిశా పటానీ యొక్క డ్యూయి మేకప్ మరియు చిక్ స్టైల్ మిమ్మల్ని సమ్మర్‌కు సిద్ధం చేసింది

# సూపర్ స్టార్ ఫ్యాన్స్.. ఇంత నమ్మకం ఏంటో..?



సెట్స్ మీద ఉన్న స్టార్ సినిమా నుంచి ఎలాంటి లీక్స్ రాకుండా జాగ్రత్తపడుతుంటారు. ఇక రాజమౌళి లాంటి డైరెక్టర్ అయితే స్ట్రిక్ట్ కండీషన్స్ తో ఈ రూల్స్ పాటిస్తాడు. సూపర్ స్టార్ మహేష్ తో రాజమౌళి చేస్తున్న సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. ఒడిశాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ నుంచి ఒక క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. మహేష్ అలా నడుచుకుంటూ వస్తుంటే ఒకరు వచ్చి నెడుతుంటాడు.. అలా నెట్టుకుంటూ వచ్చి ఒకతని ముందు మోకాళ్ల మీద కూర్చుంటాడు.ఐతే ఆ సీన్ చూస్తే రాజమౌళి సినిమా కోసం చేస్తున్న సీన్ లా అనిపించలేదు. సినిమా షూటింగ్ నుంచి లీకైన వీడియోనే కానీ రాజమౌళి అంత భారీ బడ్జెట్ తో చేస్తున్న సినిమా ఫీల్ అయితే దానికి రాలేదు. మహేష్ రాజమౌళి సినిమా దగ్గర దగ్గర 1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతుందని టాక్. అలాంటి సినిమాలో అలా నాసిరకం సీన్ ఉంటుందని సూపర్ స్టార్ ఫ్యాన్స్ అనుకోవట్లేదు.ఈ వీడియో లీకేజీ మ్యాటర్ ఏమో తెలియదు కానీ జక్కన్న షూటింగ్ చేస్తున్న విధానం ఫ్యాన్స్ కు అంతు చిక్కట్లేదు. రాజమౌళి సినిమా చేస్తున్న హంగామా ఎక్కడ కనిపించట్లేదు. సైలెంట్ గా షూట్ చేస్తున్నారనే టాక్ ఉన్నా సినిమాకు హై తెచ్చేలా రాజమౌళి ఎలాంటి క్లూస్ ఇవ్వట్లేదు. మరి అసలు రాజమౌళి ప్లాన్ ఏంటి ఆయన మహేష్ 29 సినిమా గురించి ఏం ఆలోచిస్తున్నాడు అన్నది తెలియాల్సి ఉంది.

ఆఫ్రికా అడవుల్లో షూటింగ్ చేస్తారన్న టాక్ వినిపిస్తున్నా అది ఎప్పుడన్నది క్లారిటీ రావట్లేదు. మహేష్ సినిమా జక్కన్న ప్లాన్ ఏంటి.. సినిమాకు ముందు ఇదివరకు ప్రెస్ మీట్ పెట్టి సెట్స్ మీదకు వెళ్లే రాజమౌళి మహేష్ సినిమాకు ఎందుకు అలా చేయలేదు. ఇలాంటి డౌట్లు చాలానే ఉన్నాయి. మహేష్ రాజమౌళి ఇద్దరు స్టార్ కాంబోలో చేస్తున్న ఈ సినిమాపై అంచనాలైతే ఆకాశాన్ని అంటేలా ఉన్నాయి. కానీ సినిమా గురించి అప్డేట్స్ మాత్రం అసలు రావట్లేదు.మరి ఈ సినిమా గురించి వీడియో లీక్స్, గాసిప్స్ ఇవన్నీ ఫుల్ స్టాప్ పడాలంటే మాత్రం సినిమా గురించి రాజమౌళి ప్రెస్ మీట్ పెట్టాలని ఆశిస్తున్నారు. ఎస్.ఎస్.ఎం.బి 29 లీకైన వీడియోపై సూపర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం ఆ వీడియోలో ఏం లేదు. అయినా జక్కన్న సినిమా గురించి అంత కంగారు పడాల్సిన అవసరం లేదని రిలాక్స్ అవుతున్నారు.



పావని కరణం తన మొదటి అవార్డ్ షోలో చీరలో సొగసైనదిగా కనిపిస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com